


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704

కర్నూలు సంపుటి : 03, సంచిక : 355 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ మంగళవారం -01- సెప్టెంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.



## నేపాల్ విపత్తుకు కారణం ఇదే..

నేపాల్‌లో కుప్పకూలిన భారీ హిమానీనదం

డ్రోన్ వీడియోలో రికార్డైన ప్రళయ దృశ్యాలు

వరదల కారణంగా నేపాల్, టిబెట్‌లో వందల మంది మృతి

వేలాది మంది గల్లంతు, కొనసాగుతున్న సహాయక చర్యలు

హిమాలయాల్లో పెరుగుతున్న ప్రమాదాలకు ఇదో సంకేతమన్న నిపుణులు

2లో

## నేపాల్‌లో వరద విలయం.. 900 దాటిన మృతుల సంఖ్య



2లో

వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు సామూహికంగా మృతదేహాల ఖననం

దాదాపు 4,200 మంది గల్లంతు.. వారిలో 592 మంది విదేశీయులు

జల విద్యుత్ ప్రాజెక్టు టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తీవ్ర యత్నాలు



## ఆ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం సీఎం చంద్రబాబు

- చిలకలూరిపేట రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం
- సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ మిగతా 2 లో

## విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్.. మంత్రి లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన



- విశాఖలో ఏఐజీ హాస్పిటల్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ఈ ప్రాజెక్టు ద్వారా 9 వేల మందికి ఉపాధి అవకాశాలు
- రెండు దశల్లో నిర్మాణం.. 2028 నాటికి తొలి దశ పూర్తి మిగతా 2 లో

# నల్లమల గిరుల నుంచి పరుగులు పెట్టిన కృష్ణమ్మ

### వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న మూడు జిల్లాల ప్రజల కల సాకారం
- పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- దోర్నాల వద్ద కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి
- తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు
- ప్రారంభోత్సవానికి భారీగా హాజరైన రైతులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు



అమరావతి: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల సాకారమైంది. పశ్చిమ ప్రకాశంలోని కరవు పీడిత ప్రాంతాలకు జీవనాడిగా భావిస్తున్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా మిగతా 2 లో



2లో

## నిర్మలా సీతారామన్ జీ20 పర్యటన

### ఇరాన్, చైనా అంశాలపై దృష్టి

- అమెరికాలో జరుగుతున్న జీ20 సమావేశాల్లో పాల్గొంటున్న నిర్మలా సీతారామన్
- ఇరాన్ సంక్షోభం, ఇంధన భద్రతపై భారత్ ప్రధానంగా దృష్టి
- అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు, చైనా దిగుమతులపై ఆందోళన
- భారత్‌ను ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా ప్రమోట్ చేసే ప్రయత్నం

## వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు, మా విధానం

### 30 ఏళ్ల కలను సీఎం చంద్రబాబు నిజం చేశారని ప్రశంస

- వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభంపై మార్కాపురం ప్రజలకు మంత్రి లోకేశ్ అభినందనలు
- కరవు, ఫ్లోరైడ్ సమస్యలకు ఈ ప్రాజెక్ట్‌తో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా
- ప్రాజెక్ట్ కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు ప్రత్యేక ధన్యవాదాలు



అమరావతి: దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మిగతా 2 లో

## ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలి

### సెప్టెంబర్ 2 నుంచి కాంగ్రెస్ మోసాలపై నిరసనలు

- పార్టీ శ్రేణులకు మాజీమంత్రి హరీశ్ దిశానిర్దేశం
- కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల్లో చేసిన మోసాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలి
- మళ్లీ కేసీఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు



సిద్దిపేట: సిద్దిపేట గడ్డ నుంచి కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపాలనపై ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం మిగతా 2 లో

# 1,000 రోజుల ప్రజాపాలనపై సర్కారు ప్రగతి నివేదిక

### యువతకు ఉద్యోగాలు-నైపుణ్యాలకు కొత్త వేదిక

- ★ సామాజిక న్యాయానికి పెద్దపీట
- ★ రైతులు, మహిళలు, యువతకు భరోసా
- ★ 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ★ ఆర్థిక ప్రగతి.. వ్యవసాయంలో నం.1
- ★ ప్రభుత్వ బడులకు కొత్త రూపం




హైదరాబాద్: '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి దిశగా మిగతా 2 లో

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు మంత్రి శంకుస్థాపన

- ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగింది
- మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తున్నారు
- వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తాం



హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి మిగతా 2 లో



2లో

## మోదీకి ఉజ్బెకిస్థాన్ పురస్కారం.. బాబర్‌ను గుర్తుచేసిన ఒవైసీ

ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం

మొఘల్ చక్రవర్తి బాబర్ పుట్టిన దేశమే ఇదని గుర్తుచేసిన ఒవైసీ

బాబర్‌ను విమర్శించే బీజేపీకి ఇదే నా అభినందనలంటూ వ్యంగ్యం

ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఒప్పందం

శివసూర్య
తెలుగు దిన పత్రిక



## నల్లమల గిరుల నుంచి పరుగులు పెట్టిన కృష్ణమ్మ

అమరావతి: ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల కల సాకారమైంది. పశ్చిమ ప్రకాశంలోని కరవు పీడిత ప్రాంతాలకు జీవనాధారమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద ప్రాజెక్టు సొరంగాల నుంచి ఉరకలేస్తూ వచ్చిన కృష్ణా జలాలకు ఆయన భక్తిశ్రద్ధలతో జలహారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ చారిత్రక ఘట్టంతో ఆ ప్రాంత రైతులు, ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ సందర్భంగా గంటవానిపల్లె ఫీడర్ కెనాల్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వయంగా నీళ్లలోకి దిగి కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, చీర సమర్పించి హారతి ఇచ్చారు. అంతకుముందు, జలహారతి ప్రదేశానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి గిరిజన మహిళలు తమ సంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పండితులు ముఖ్యమంత్రికి శ్రీశైలం మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. నల్లమల కొండలను తొలుచుకుంటూ నిర్మించిన రెండు భారీ సొరంగాల నుంచి కృష్ణా జలాలు గంటవానిపల్లె వద్ద ఆక్విడెక్టుకు చేరుకుని, అక్కడి నుంచి నల్లమల సాగర్ రిజర్వాయర్‌లోకి పరుగులు తీశాయి. ఈ దృశ్యాన్ని సభా ప్రాంగణం నుంచి వీక్షించిన మార్కాపురం రైతులు, మహిళలు పులకించిపోయారు. తమ ప్రాంతానికి కృష్ణమ్మ రావడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. ఈ చారిత్రక కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నిమ్మల రామానాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, డీబీవీ స్వామి, అనగాని సత్యప్రసాద్, పార్థసారథి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దశాబ్దాల నిరీక్షణకు కూటమి ప్రభుత్వం తెరదించిందని, ఇచ్చిన మాట ప్రకారం వెలిగొండను పూర్తి చేసిందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేపాల్ విపత్తుకు కారణం ఇదే..

ఢిల్లీ: హిమాలయ పర్వతశ్రేణుల్లోని లాంగ్‌టాంగ్ లిరుంగ్ శిఖరం వద్ద ఓ భారీ హిమానీనదం, దాని కింద ఉన్న రాతి పొరలు సహా కుప్పకూలింది. ఈ ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డయ్యాయి. ఈ ఘటన కారణంగానే గత వారం నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో భీకర వరదలు సంభవించి వందలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు శాస్త్రవేత్తలు నిర్ధారించారు. చైనాకు చెందిన ఒక ఫోటోగ్రాఫర్ సుమారు 7,200 మీటర్ల ఎత్తు నుంచి ఈ విపత్తును తన డ్రోన్ కెమెరాలో చిత్రీకరించారు. భారీ మంచు ఫలకం, రాళ్లతో కూడిన పర్వత భాగం ఒక్కసారిగా విరిగిపడటం, ఆ తర్వాత పర్వతాల నుంచి దట్టమైన ధూళి మేఘాలు పైకి లేవడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. విరిగిపడిన భాగం సుమారు 1,200 మీటర్ల దిగువన ఉన్న లోయలో పడటంతో మంచు, రాళ్లు, బురదతో కూడిన ఉప్పెన సృష్టించింది. ఈ ప్రళయం కారణంగా ఆగస్టు 26న భోటేకోశి, త్రిశూలి నదుల్లో ఒక్కసారిగా నీటిమట్టం పెరిగి భారీ విధ్వంసం సృష్టించింది. ఈ వరదల వల్ల నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో వందలాది మంది మరణించగా, వేలాది మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారిలో ఎక్కువ మంది నేపాల్‌కు చెందినవారే. ఈ విపత్తు "ఊహాతీతమైనది, హృదయ విదారకమైనది" అని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఆవేదన వ్యక్తం చేశారు. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల వల్ల నష్టాన్ని అంచనా వేయడం సవాలుగా మారిందని ఆయన తెలిపారు. శాటిలైట్ చిత్రాలు, భూకంప డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు... లాంగ్‌టాంగ్ లిరుంగ్ ఉత్తర భాగంలో భారీ స్థాయిలో మంచు, రాళ్లు విరిగిపడటమే ఈ వరదలకు కారణమని తేల్చారు. హిమానీనదం కూలిపోవడం భూకంప లేఖినిపై 5.2 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయని వెల్లడించారు. హిమాలయాల్లో ఇలాంటి విపత్తులు ఇటీవలి కాలంలో తరచుగా జరుగుతున్నాయని, ఎత్తైన ప్రదేశాల్లోని అస్థిరమైన మంచు, రాళ్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

## నేపాల్‌లో వరద విలయం.. 900 దాటిన మృతుల సంఖ్య

ఢిల్లీ: పొరుగు దేశం నేపాల్‌ను భారీ వరదలు అతలాకుతలం చేశాయి. ఈ జల ప్రళయంలో మృతుల సంఖ్య 900 దాటింది. ఈరోజు నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్‌ఆర్ఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు 903 మృతదేహాలను వెలికితీశారు. నదీ తీరాల్లో కొట్టుకొచ్చిన మృతదేహాలతో విపత్తు తీవ్రత స్పష్టమవుతోంది. ఈ విపత్తులో అత్యధికంగా దక్షిణ చిత్వాన్ జిల్లాలో 272 మృతదేహాలు లభ్యమయ్యాయి. పెద్ద సంఖ్యలో లభిస్తున్న మృతదేహాలను నిర్వహించడం అధికారులకు పెను సవాలుగా మారింది. వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు, కాళీ గండకి, త్రిశూలి నదుల సంగమ స్థలమైన దేవఘాట్‌లో చాలా మృతదేహాలను సామూహికంగా ఖననం చేశారు. భవిష్యత్తులో గుర్తింపు ప్రక్రియ కోసం, ఖననం చేయడానికి ముందు మృతదేహాల నుంచి డీఎన్ఏ నమూనాలను సేకరించినట్లు చిత్వాన్ జిల్లా యంత్రాంగం తెలిపింది. మరో 21 గుర్తుతెలియని మృతదేహాలను వివిధ ఆసుపత్రుల్లో ఉంచామని, బంధువులు వచ్చి గుర్తించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ వరద విపత్తులో సుమారు 4,247 మంది ఆచూకీ గల్లంతైందని ఎన్‌డీఆర్‌ఆర్ఎంఏ వెల్లడించింది. వీరిలో 592 మంది విదేశీయులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. భోటేకోశి, త్రిశూలి నదీ తీరాల్లోని జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 933 మంది కార్మికుల ఆచూకీ కూడా తెలియరాలేదు. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నేపాల్ ఆర్మీ, పోలీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కూడా గల్లంతైన వారిలో ఉన్నారు. సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 252 మంది విదేశీయులు సహా మొత్తం 10,451 మందిని సురక్షితంగా కాపాడారు. నేపాల్ ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 3,344 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. జలవిద్యుత్ ప్రాజెక్టుల టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు భారత, చైనా సాంకేతిక బృందాల సహాయం తీసుకుంటున్నారు. మొత్తం 20,819 మంది సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఈ విపత్తులో 267 మంది గాయపడగా, వారిలో 156 మంది చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు.

## ఆ ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సాయం సీఎం చంద్రబాబు

అమరావతి: పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన చిలకలూరిపేట సమీపంలో ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. విజయవాడ నుంచి తిరుపతి వెళుతున్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఆటో నుజ్జునుజ్జయి, అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామానికి చెందినవారని అధికారులు గుర్తించారు. ఒకే గ్రామానికి చెందిన ఎనిమిది మంది మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

### నిర్మలా సీతారామన్ జీ20 పర్యటన

## ఇరాన్, చైనా అంశాలపై దృష్టి

ఢిల్లీ: అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ఆష్‌విల్‌లో నిర్వహిస్తున్న జీ20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశంలో భారత్ పలు కీలక అంశాలను లేవనెత్తనుంది. ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా విధిస్తున్న ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు, ఇంధన భద్రత వంటి అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఈ సమావేశాల్లో పాల్గొనే నిమిత్తం నిర్మలా సీతారామన్ నిన్న సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్-స్పార్టన్‌బర్గ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా ఆమెకు సాదర స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సుకు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ ఆతిథ్యమిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి పునరుద్ధరణ, ఆర్థిక అసమతుల్యతలను తగ్గించడం, సరఫరా గొలుసులను బలోపేతం చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో కూలంకషంగా చర్చించనున్నారు. అయితే, ఇరాన్ సంక్షోభం కారణంగా ఇంధన భద్రతకు వాటిల్లే ముప్పుపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముడి చమురు, సహజవాయువు ధరలు పెరిగితే, అది భారత దిగుమతి వ్యయాన్ని పెంచడమే కాకుండా.. ద్రవ్యోల్బణం, రూపాయి విలువపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుందని భారత్ భావిస్తోంది. మరోవైపు, చౌకగా లభించే చైనా ఉత్పత్తుల వల్ల దేశీయ పరిశ్రమలకు కలుగుతున్న నష్టాన్ని ఎత్తిచూపుతూనే, ఏకపక్ష సుంకాల విధింపును భారత్ వ్యతిరేకించనుంది. అంతర్జాతీయ సంస్థలకు భారత్‌ను ఒక ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయ ఉత్పాదక, పెట్టుబడుల కేంద్రంగా ప్రమోట్ చేసేందుకు నిర్మలా సీతారామన్ ఈ వేదికను వినియోగించుకోనున్నారు. డిసెంబర్‌లో మయామిలో జరగనున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశానికి ఈ భేటీ ఒక సన్నాహక వేదికగా నిలవనుంది.

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి సుమారు రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తానన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. హుస్నాబాద్లో ఇంజినీరింగ్ కళాశాల మండలంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. చిగురుమామిడి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, సైదాపూర్ మండలంలో అదనంగా మరో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించనున్నట్లు మంత్రి పొన్నం చెప్పారు. భీమదేవరపల్లి మండలంలో నవోదయ పాఠశాల ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ రాబోతున్నాయన్నారు. హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ, మరో స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని, రేపటి భవిష్యత్తులో మంచి ప్లేస్మెంట్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, పుర అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు ఏఐజీ.. రూ.2,000 కోట్లతో వెయ్యి పడకల హాస్పిటల్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వైద్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ఆసియాలోనే ప్రసిద్ధి గాంచిన ఏఐజీ (ఏఐజీ) హాస్పిటల్స్ ఇప్పుడు విశాఖపట్నంలో కొలువుదీరనుంది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ మెగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. విశాఖ ఆనందపురం మండలం ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

రూ.2,000 కోట్ల పెట్టుబడి, 9,000 ఉద్యోగాలు

విశాఖలో నెలకొల్పనున్న ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం ఏఐజీ యాజమాన్యం ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. నిర్మాణం పూర్తయితే వెయ్యి పడకల సామర్థ్యంతో ఇది ఉత్తరాంధ్రలోనే అతిపెద్ద వైద్య కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడగలదని అంచనా వేస్తున్నారు.

రెండు దశల్లో నిర్మాణం.. ప్రపంచ స్థాయి సేవలు

హాస్పిటల్ నిర్మాణాన్ని రెండు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్ నాటికి సేవలు ప్రారంభించాలని భావిస్తున్నారు. మిగిలిన 350 పడకలతో రెండో దశను ఆ తర్వాత రెండేళ్లలో పూర్తి చేస్తారు. మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో హాస్పిటల్ క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, 50కి పైగా వైద్య విభాగాలతో ప్రపంచ స్థాయి సేవలు అందించనున్నారు. కేవలం వైద్య సేవలే కాకుండా ఒకేచోట శిక్షణ, పరిశోధన, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సదుపాయాలతో ఒక సంపూర్ణ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నారు.

ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం

శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలు, భవిష్యత్ సేవలకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక ఆడియో విజువల్ (ఏవీ)ను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గణబాబు, ఏఐజీ వైస్ ఛైర్మన్ పీవీఎస్ రాజు, డైరెక్టర్ జీవీ రావు, సీఈవో సామ్ రిజ్వీ, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## 1,000 రోజుల ప్రజాపాలనపై సర్కారు ప్రగతి నివేదిక

హైదరాబాద్: '2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి వలయాలతో హైదరాబాద్ నుంచి గ్రామీణ తెలంగాణ వరకు సమగ్ర అభివృద్ధి దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నాం' అని నివేదికలో స్పష్టంచేసింది. అంశాలవారీగా ప్రగతిని ప్రస్తావించింది. "1,000 రోజుల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యమిచ్చాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను పునర్నిర్మించడం, సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం, రైతులు-మహిళలు-యువతకు భరోసా కల్పించడం, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడం, భవిష్యత్తు తెలంగాణకు ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడంలో.. కొత్త అధ్యాయాన్ని నమోదు చేశాం" అని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో.. ప్రజా ప్రభుత్వం సెప్టెంబరు 1కి 1,000 రోజుల మైలురాయిని చేరుకుంటున్న నేపథ్యంలో.. 'ప్రగతి నివేదిక'ను ఆదివారం విడుదల చేసింది.

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలతో మహిళలకు దాదాపు రూ.11 వేల కోట్ల ప్రయాణ వ్యయం ఆదా అయింది. గృహజ్యోతి కింద 53 లక్షలకుపైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, 4.54 లక్షల మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలు, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ అందించాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులిచ్చాం. నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నాం. కొత్తగా 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చాం. తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం.అర్హులకు ఇంటినిర్మాణానికి రూ.5 లక్షల సహాయం ఇస్తున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహించి కులాల వారీ సామాజిక స్థితిగతులు వెల్లడించాం. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం 59 ఎస్సీ ఉపకులాలను 3గ్రూపులుగా వర్గీకరించి, ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ఘనత వహించింది. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరింది. గిగ్ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తెచ్చాం.

2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరింది. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే దాదాపు 91 శాతం అధికం. సంక్షేమాన్ని కొనసాగిస్తూనే పెట్టుబడులు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, సాంకేతిక రంగాల విస్తరణతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చింది. రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఊరటనిచ్చాం. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకుపైగా పెట్టుబడి సాయం అందించాం. రైతు సంక్షేమానికి రూ.1.68 లక్షల కోట్ల వ్యయం చేశాం. వరి సాగు, ఉత్పత్తిలో దేశంలో నంబర్-1గా నిలిచింది తెలంగాణ. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర న్యాయమైన వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తున్నాం.

72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాం. యువతలో నైపుణ?యం పెంపొందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించాం. 65 ప్రభుత్వ ఐటీఐలు, 57 పాలిటెక్నిక్ కాలేజీలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గోషామహల్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టాం. 2023 డిసెంబరు 7 నుంచి 2026 ఆగస్టు 12 వరకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా 5,18,186 మందికి రూ.2,526.12 కోట్ల సాయం అందించాం. సీఎంఆర్ఎఫ్ వైద్య రీయింబర్స్‌మెంట్ ద్వారా 4,78,789 మంది పేద రోగులకు రూ.1,635.34 కోట్లు.. 39,712 మందికి రూ.798.41 కోట్ల ఎల్ఓసీలు ఇచ్చి ఆదుకున్నాం. కేంద్రం ప్రకటించే పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి పురోగతి సాధించింది. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. ఇప్పటికే 105 మంజూరుచేశాం. 22 లక్షలకుపైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం ఇస్తున్నాం.

### వెలిగొండతో వెలుగులు.. ఇది నినాదం కాదు,

## మా విధానం: మంత్రి నారా లోకేశ్

అమరావతి: దశాబ్దాల కల సాకారమవుతున్న చారిత్రక సందర్భంలో మార్కాపురం జిల్లా ప్రజలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంత దశ, దిశ మారబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "వలసల కష్టాలకు సెలవు చెబుతూ, అభివృద్ధికి స్వాగతం పలుకుతున్న మార్కాపురం జిల్లా ప్రజలకు వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు" అని తన సందేశాన్ని ప్రారంభించారు. దాదాపు 30 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిజం చేస్తున్నారని కొనియాడారు. తీవ్ర కరవుతో అల్లాడుతున్న ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు దశాబ్దాలుగా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ భూతం నుంచి విముక్తి కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వివరించారు. "వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కేవలం సాగునీరే కాకుండా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతాం. తాగు, సాగు నీటి లభ్యతతో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం" అని లోకేశ్ తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించి, తమ భూములను, గ్రామాలను త్యాగం చేసిన నిర్వాసితులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రజా ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి చేయడం ద్వారా వారి అభిమానాన్ని పొందడమే మేం కోరుకునే అసలైన క్రెడిట్. 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' అనేది కేవలం నినాదం కాదు, అది కూటమి ప్రభుత్వ విధానం" అంటూ ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. వెలిగొండ జలాలతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### మోదీకి ఉజ్బెకిస్థాన్ పురస్కారం..

## బాబర్‌ను గుర్తుచేసిన ఒవైసీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పురస్కారం లభించడంపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ పుట్టిన దేశం నుంచి ప్రధానికి ఈ గౌరవం దక్కడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ బీజేపీ, సంఘ్ పరివార్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ పరిణామంపై బీజేపీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని, ఇది వారికి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయమని ఒవైసీ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. "భారత్‌కు బాబర్ ఏ దేశం నుంచి వచ్చాడో, అదే దేశం ఇప్పుడు మన ప్రధానమంత్రికి పురస్కారం ఇచ్చి గౌరవించింది. దీనికి బీజేపీకి నా అభినందనలు" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఉజ్బెకిస్థాన్‌లోని ఫెర్గానా లోయకు చెందినవాడే బాబర్ అని ఒవైసీ గుర్తుచేశారు. తరచూ తమ రాజకీయ విమర్శల్లో బాబర్ పేరును ప్రస్తావించే సంఘ్ పరివార్, ఆరెస్సెస్ మద్దతుదారులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. "మీరు బాబర్ పేరుతో ఎన్నో రకాలుగా దూషించారు, అవమానించారు. కానీ ఇప్పుడు అదే దేశ ప్రజలు మీకు అవార్డు ఇచ్చి గౌరవిస్తున్నారు. ఇకనైనా బాబర్ పేరుతో చేసే విమర్శలు ఆగిపోతాయని ఆశిస్తున్నా" అని ఒవైసీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ 'ఓలీ దరజలీ దోస్లిక్' (ఆర్డర్ ఆఫ్ ఫ్రెండ్‌షిప్) పురస్కారాన్ని ప్రదానం చేశారు. విదేశీ నేతలకు ఇచ్చే ఇది ఉజ్బెకిస్థాన్ అత్యున్నత పౌర పురస్కారం. ఈ అవార్డును భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న బలమైన స్నేహ బంధానికి అంకితమిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పర్యటనలో ఇరు దేశాల సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడంతో పాటు వాణిజ్యం, ఇంధనం వంటి రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి గుర్తింపుగా ప్రధాని మోదీ గతంలోనూ పలు దేశాల నుంచి అత్యున్నత పురస్కారాలు అందుకున్న విషయం తెలిసిందే.

## ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలి



సిద్దిపేట: సిద్దిపేట గడ్డ నుంచి కాంగ్రెస్ వెయ్యి రోజుల మోసపాలనపై ప్రజాచైతన్యం పేరుతో మరో ఉద్యమానికి సన్నద్ధం కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సెపటటంబర్ 2 నుంచి పార్టీ ఆధ్వర్యంలో వారంపాటు చేపట్టనున్న నిరసన కార్యక్రమాల గురించి చర్చించారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల్లో చేసిన మోసాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, ఇదే విషయాన్ని ప్రజల్లో ఎండగట్టేలా ప్రతీ కార్యకర్త ఒక సైనికుడి తరహాలో ముందుకు రావాలని సూచించారు. మళ్లీ కేసీఆర్ రావాలి అని ప్రజలు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆచరణ కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి ప్రజలను మోసం చేసిందని హరీశ్ మండిపడ్డారు. హామీల అమలు విఫలంతోపాటు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అవినీతి అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హామీల బకాయిలను మరోసారి బాకీ కార్డుల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 3న వ్యవసాయ రంగంలో కాంగ్రెస్ వైఫల్యాలను, 4న పెన్షన్ మహిళలకు రూ.2,500 హామీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అంశాలపై వంటావార్పు, 5న జాబ్ కేలండర్, నిరుద్యోగం అంశంపై నిరసన, విద్యార్థులకు రూ.12 వేల కోట్ల ఫీజు బకాయిలు, ప్రభుత్వ నిర్లక్ష్యం, తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలని పిలుపునిచ్చారు. 6న సిద్దిపేట పట్టణంలో భారీ ఆటో ర్యాలీ, 7న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు చేయాలని సూచించారు. నిరసన కార్యక్రమంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలని హరీశ్ స్పష్టం చేశారు.

## కుటుంబ పాలన నుంచి ప్రజా పాలన వైపు..

హైదరాబాద్: గత భారాస పాలనలో అధికారం ఒక వ్యక్తి, ఒక కుటుంబం చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడ్డాయనీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనను పునరుద్ధరించామని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకోవడం ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత పదేళ్లలో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్షాలు, సామాన్య ప్రజల గొంతుకకు విలువ లేకుండా పోయిందనీ.. సచివాలయాన్ని ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారని, ప్రశ్నించే వారిని శత్రువులుగా చూశారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.42 కోట్ల మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. సంక్షేమానికి ప్రాధాన్యం: 'మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నాం. రూ.2 లక్షల వరకు పంటరుణాల్ని మాఫీ చేసి దాదాపు 25 లక్షల మంది రైతులను రుణవిముక్తులను చేశాం. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచాం. భారీగా ధాన్యం కొనుగోళ్లతోపాటు సన్నవడ్లకు బోనస్ అందించాం. దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. గత ప్రభుత్వం మిగిల్చిన భారీ అప్పులు, బడ్జెట్ వెలుపలి రుణాలు, పెండింగ్ బకాయిలు, అసంపూర్తి ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోంది' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## నాన్న స్వప్నం సాకారం కావడం సంతోషంగా ఉంది..

అమరావతి: నాన్నగారి స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టు సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉంది. ఆ మహాయజ్ఞంలో భాగస్వామిని కావడం.. మా ప్రభుత్వ హయాంలో అత్యంత క్లిష్టమైన జంట సొరంగాలను పూర్తిచేసి జాతికి అంకితం చేయడం.. ఇవాళ వాటి ద్వారా కృష్ణా జలాలు ప్రవహించడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. రక్షిత మంచినీరు లేక ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న లక్షలాది కుటుంబాలకు, సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులకు వెలిగొండ ఒక సంజీవని. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ చరిత్రను మార్చేలా కొన్నాళ్లుగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రచారం, ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి.. క్రెడిట్ చోరీ యత్నాలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు చరిత్ర చాలా స్పష్టం.. శిలాఫలకం మాత్రమే మీది.. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాలు పూర్తి చేసిన ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ' అంటూ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు.

మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు.. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరంటూ సీఎం చంద్రబాబుకు చురకలంటించారు. నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టి.. నల్లమలసాగర్‌ను నింపి.. రైతులకు సాగునీరు, ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించాలని హితవు పలికారు. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలో పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ ఆదివారం పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. కానీ వెలిగొండపై చంద్రబాబు, ఆయన ఎల్లో మీడియా చేస్తున్న హడావుడి చూస్తే ఆశ్చర్యమేస్తోంది. కొన్ని రోజులుగా చేస్తున్నవన్నీ వెలిగొండ నిర్మాణ చరిత్రను మార్చే పబ్లిసిటీ ఫీట్లు, క్రెడిట్ చోరీ ప్రయత్నాలే. చంద్రబాబు గారూ వెలిగొండ చరిత్ర చాలా స్పష్టం. శిలాఫలకం మాత్రమే మీది. సంకల్పం, సమగ్ర నిర్మాణం వైఎస్సార్ గారిది.. కీలక జంట సొరంగాల పూర్తి ఘనత మా ప్రభుత్వానిది.. ఇప్పుడు జరుగుతున్నది మీ క్రెడిట్ చోరీ. చంద్రబాబు గారూ మీరు, మీ అనుకూల మీడియా ఎంతగా చరిత్రను వక్రీకరించినా వాస్తవాలు మారవు. మీ మీడియాలో మీకు భజన చేయించుకున్నంత మాత్రాన నిజాలను దాచలేరు. 1996లో హడావుడిగా, అప్పట్లో ఎన్నికల ముందు శంకుస్థాపన రాయి వేసి చేతులు దులుపుకొన్నారు. ఆ తర్వాత 2004 వరకూ ఎనిమిదేళ్లు అధికారంలో ఉన్నా ప్రాజెక్టును ఒక్క అడుగూ ముందుకు తీసుకెళ్లలేదు. ఆ ఎనిమిదేళ్లలో మీరు ఖర్చు చేసింది కేవలం రూ.10 లక్షలు. అదీ శంకుస్థాపన, సభ ఏర్పాట్లకే. వెలిగొండపై మీ చిత్తశుద్ధి ఏమిటో ఈ ఒక్క వాస్తవమే చెబుతోంది.

వైఎస్సార్ గారు ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞంలో భాగంగా వెలిగొండకు సమగ్ర రూపమిచ్చారు. జంట సొరంగాలు, నల్లమలసాగర్, మూడు డ్యామ్‌లు, ఫీడర్ ఛానల్, ప్రధాన కాలువల నిర్మాణాన్ని చేపట్టి ప్రాజెక్టును సాకారం చేశారు. వెలిగొండకు ప్రాణం 37.587 కిలోమీటర్ల జంట సొరంగాలు. అవి లేకపోతే కృష్ణా జలాలు రావు. వైఎస్సార్ గారు ప్రారంభించిన నిర్మాణ దశలో 20.333 కిలోమీటర్లు పూర్తయ్యాయి. 2014--19 మధ్య మీ హయాంలో జరిగింది కేవలం 6.686 కిలోమీటర్లు. ఒక్క సొరంగానికి కూడా బ్రేక్‌త్రూ సాధించలేకపోయారు. మా ప్రభుత్వ హయాంలో కరోనా, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే మిగిలిన అత్యంత క్లిష్టమైన 10.568 కిలోమీటర్ల తవ్వకాన్ని పూర్తి చేశాం. టన్నెల్--1ను 2021 జనవరిలో, టన్నెల్--2ను 2024 జనవరిలో పూర్తిచేశాం. 2024 మార్చి 6న జంట సొరంగాలను జాతికి అంకితం చేశాం. హెడ్ రెగ్యులేటర్లు, కాలువల అనుసంధాన పనులు చేపట్టి నీటి తరలింపునకు మార్గం అప్పుడే మేం సిద్ధం చేశాం. మరి మొత్తం ప్రాజెక్టును మీరే నిర్మించినట్లు ఎలా చెప్పుకుంటారు? ఏ కాంట్రిబ్యూషన్ లేకుండానే మొత్తం క్రెడిట్‌ను కాజేయాలనుకోవడం మీ సహజ నైజానికి మరో నిదర్శనం కాదా? మరోవైపు మీరు అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారు. మేం చేపట్టిన పెద్దదోర్నాలలోని 131 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు? వెనుకబడిన ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మేం ప్రారంభించిన మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని ఎందుకు ఆపేశారు? ప్రభుత్వ రంగంలో పూర్తిచేయాల్సిన మెడికల్ కాలేజీని ప్రైవేటు పేరుతో మీ వాళ్ల చేతుల్లో పెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారు? వెనుకబడిన ప్రాంతాలపై మీకున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం కావాలా? జంట సొరంగాలను మేం 2024లోనే సిద్ధం చేస్తే, 26 నెలలపాటు నిర్వాసితుల పునరావాసాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? నల్లమలసాగర్‌కు నీటిని ఎందుకు తరలించలేదు? రెండేళ్లపాటు ప్రజలకు అందాల్సిన సాగు, తాగునీటి ప్రయోజనాలను ఎందుకు ఆలస్యం చేశారు? మరోవైపు నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కూడా పూర్తిగా చెల్లించలేదు. ఇప్పటికే వందలాది కుటుంబాలు తమకు పునరావాస ప్యాకేజీ కింద అందాల్సిన డబ్బులు అందలేదని, అయినా బలవంతంగా ఊళ్లు ఖాళీ చేయిస్తున్నారని, తమ ఊళ్లకు కరెంటు కట్ చేశారని, తాగునీటి సరఫరాను ఆపేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవేమీ మీకు కనిపించడం లేదా? చంద్రబాబు గారూ ప్రచార ఆర్భాటాన్ని పక్కన పెట్టండి. నల్లమలసాగర్‌ను నింపండి. రైతులకు సాగునీరు ఇవ్వండి. ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు రక్షిత మంచినీరు అందించండి. పెద్దదోర్నాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని, మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రభుత్వ రంగంలో పూర్తిచేయండి.

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
శివసూర్య
తెలుగు దిన పత్రిక



## కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



మెళియాపుట్టి, శివ సూర్య ఆగస్టు 31: పాతపట్నం స్థానిక సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు పరిధిలో న్యాయవాదు లంతా విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై వరుసగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాదులు రక్షణ కోసం న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలని కోరుతూ న్యాయవాదులంతా ముక్త కంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యు దాలయ్య, ఎం రమణ సీనియర్ న్యాయవాదులు ఎం రామారావు, జీ సూర్యం, ఎస్ రవికుమార్, జి ఫల్గుణ రావు, పి అప్పలనాయుడు ,జి సుందర్రావు ,ఎల్ యుగంధర్, సి హెచ్ రామకృష్ణ, ఎం రామారావు, జి షణ్ముఖ రావుతదితరులు పాల్గొన్నారు.

## మహారథోత్సవంలో తెదేపా జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కా రెడ్డి



మంత్రాలయం, శివ సూర్య, ఆగస్టు 31 : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి 355వ మహారతోత్సవంలో తెదేపా కర్నూలు జిల్లా పార్లమెంటు మాజీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఈయనతో పాటు తెలంగాణ రాష్ట్ర వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మప్పతో కలిసి సోమవారం రోజు మంత్రాలయం చేరుకున్న తిక్కారెడ్డికి తెదేపా నాయకులు పన్నగ వెంకటేశప్ప స్వామి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, జిల్లా తెదేపా నాయకులు ఎల్లారెడ్డి, సుంకప్ప గారి నరసింహ హండే హనుమంతు, కోసిగి తెదేపా నాయకులు భరద్వాజ్ శెట్టి, సున్నం రామకృష్ణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం చేరుకున్న వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి తో కలిసి రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకున్నారు. ఉత్సవమూర్తి ప్రహ్లాద రాయల వసంతోత్సవ కార్యక్రమంలో పీఠాధిపతితో కలిసి పాల్గొన్నారు. మహారథోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కా రెడ్డి పాల్గొన్నారు.

## పెద్దహ్యాట గ్రామంలో వైభవంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి ప్రత్యేక పూజలు..!

**ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్**



శివసూర్య న్యూస్ ఆగస్ట్ 31:హోలగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ప్రత్యేక పూజా



కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. లిఈ పవిత్ర కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, శ్రీ వీరభద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఈబీజీ గోవింద్ గౌడ్ గారు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి పూజలు సమర్పించారు. అనంతరం పెద్దహ్యాట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని శ్రీ వీరభద్రేశ్వర స్వామివారిని ప్రార్థించారు.ఈబీజీ గోవింద్ గౌడ్ గారు ఆలయానికి చేరుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూలహారంతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ గారు మాట్లాడుతూ, పెద్దహ్యాట గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంప్రదాయాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామంలో నిర్వహించే దేవాలయ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు.శ్రీ వీరభద్రేశ్వర స్వామివారి కృపాకటాక్షాలతో పెద్దహ్యాట గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఈబీజీ గోవింద్ గౌడ్ గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పంపయ, మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్ గారు, స్వామి గారు, మలయ్య గారు, వీరేష్ గారు, రాము గారు, తిరుపతి గారు, బసవ గారు, కనయ్య గారు, రామ గారు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాచాని బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**– ఎమ్మిగనూరు తహసిల్దార్ శ్రీనివాసులు, డాక్టర్ ఎం నాగవంశీకృష్ణ,**





ఎమ్మిగనూరు,శివసూర్య,ఆగస్టు 31 :అరుణ భూమి న్యూస్:ఎమ్మిగనూరు: పట్టణంలోని మాచాని బాలికల ఉన్నత పాఠశాలలో సీసీసీ సెక్రటరీ ఉదయగిరి మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.



కార్యక్రమానికి ఎమ్మిగనూరు తహసీల్దార్ శ్రీనివాసులు, శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. నాగవంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీసీ సెక్రటరీ ఉదయగిరి మహమ్మద్ షరీఫ్ ముఖ్య అతిథులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు టీవీలు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్ల వంటి స్క్రీన్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నందున కంటి పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.డాక్టర్ ఎం. నాగవంశీకృష్ణ మాట్లాడుతూ చిన్నారుల్లో కంటి చూపు తగ్గడం వంటి సమస్యలను వారు స్వయంగా గుర్తించి తల్లిదండ్రులకు చెప్పలేని పరిస్థితి ఉంటుందన్నారు. అందువల్ల పాఠశాల స్థాయిలోనే కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించవచ్చన్నారు. విద్యార్థులు టీవీకి దగ్గరగా కూర్చొని చూడటం, తరచూ కళ్లను రుద్దడం, కళ్లలో నీరు కారడం, బ్లాక్‌బోర్డు సరిగా కనిపించకపోవడం, పుస్తకాల్లో తప్పులు రాయడం వంటి లక్షణాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.మాచాని బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 3,000 మంది విద్యార్థినులు ఉన్నందున ఇలాంటి పాఠశాలను కంటి వైద్య శిబిరం కోసం ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు చదువు, క్రీడలతో పాటు కంటి చూపు కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ శిబిరాన్ని మూడు, నాలుగు రోజుల పాటు కొనసాగించి విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు అందిస్తామని చెప్పారు.పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన హెచ్‌ఎంకు, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు డాక్టర్ నాగవంశీకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల సిబ్బంది, విద్యార్థినులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ



మెళియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 31: మెళియాపుట్టి మండలం తాసిల్దారు గా బడే పాపారావు పదవీ విరమణ సభ సోమవారం సాయంత్రం శ్రీ లక్ష్మీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి సీఈవో ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు. తాసిల్దార్ బడే పాపారావు ప్రభుత్వ సేవలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారు. ఆయన ఉద్యోగ విరమణ పొంది, తన నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే తీరుతో ప్రత్యేక గుర్తింపు పొందారు. బడే పాపారావు వజ్రపుకొత్తూరు మండలం సీతాపురం గ్రామంలో 1964 ఆగస్టు 12న బడే కర్రయ్య, మహాలక్ష్మి దంపతులకు తొలి సంతానంగా జన్మించారు. 1986లో పద్మావతి తో వివాహమై వీరికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. బడే పాపారావు1987 లో టైపిస్టు గా ప్రభుత్వ సేవలో చేరిఅంచెలంచెలుగా ఎదుగుతూ నందిగాం, వజ్రపుకొత్తూరు మండలాల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా, డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. 2020లో పలాస తహశీల్దార్ గా ఉద్యోగోన్నతి పొందిన అనంతరం మందస, కొత్తూరు మండలాల్లో సేవలందించారు. ప్రస్తుతం మెళియాపుట్టి తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆగస్టు 31 సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. సేవా కాలంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 2021లో అప్పటి జిల్లా కలెక్టర్ జె.నివాస్ చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్ ఆవార్డు అందుకున్నారు. అలాగే 2023లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి చేతుల మీదుగా మరో ఉత్తమ సేవా పురస్కారం అందుకుని తన ప్రతిభను చాటుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ, పారదర్శక పరిపాలన, సిబ్బందితో సమన్వయం, ప్రజలకు సత్వర సేవలు అందించడంలో పాపారావు చూపిన కృషి ప్రశంసలు అందుకుంది. ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా అధికారులు, సహచర ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు ఆయనకు అభినందనలు తెలుపుతూ, విశ్రాంత జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బంధువులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువుగా పోలీసు సేవలు. --సర్కిల్ ఇన్స్పెక్టర్ కే వెంకటరావు.





మెలియాపుట్టి, శివ సూర్య, ఆగస్టు 31: ప్రజలకు చేరువగా పోలీస్ సేవలు ఉంటాయని పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరావు తెలిపారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పెద్ద పద్మాపురం, వసుంధర గ్రామంలో సిఐ, ఎస్సై అమీర్ అలీ పల్లె నిద్ర కార్యక్రమమును నిర్వహించారు. అందులో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వారికి పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఈ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు సమావేశమై మహిళలు, వృద్ధులు, యువత భద్రత, సైబర్ నేరాలు, మహిళలకు మాదక ద్రవ్యాల నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ పై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న పోలీసుల దృష్టికి తీసుకు రావాలని సందర్భముగా తెలిపారు. ఆయనతోపాటు వసుంధర గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కోసమాల పిఏసిఎస్ చైర్మన్ సలాన మోహనరావు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.





## కమనీయం రాఘవేంద్రుని మహారథోత్సవం

----రథోత్సవం పై హెలికాప్టర్ నుండి పూలవర్షం

----తుంగా తీరాన భక్త జన ప్రవాహం

----రాఘవేంద్రుని నామస్మరణ తో మారుమోగిన మంత్రాలయం

---భక్తులతో పులకించిన శ్రీ మఠం







మంత్రాలయం,శివసూర్య, ఆగస్టు 31: పరమ పావనడు. రాఘవేంద్రుని నామస్మరణ తో మారుమోగుతుండగా... తుంగభద్ర వరదల కదిలివచ్చిన భక్త జన ప్రవాహం మధ్య... వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య, భాజభజంత్రీల మధ్య భక్త జన భాంధువుడు కలియుగ ప్రత్యక్ష దైవం రాఘవేంద్రుని 355 వ సప్త ఆరాధనోత్సవాలలో బాగంగా ఉత్తరాధన పురస్కరించుకుని మహారథోత్సవం కమనీయంగా సాగింది. మఠం పీఠాధిపతులు సుభుధేంద్రతీర్థుల అధ్వర్యంలో సోమవారం మహారథోత్సవం సందర్భంగా రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయులను పల్లకి ఆశీనులను చేసి భక్తుల హర్షధ్వనుల మధ్య భాజభజంత్రీల మధ్య సంస్కృత విద్యాపీఠం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి మఠం చేరుకుని మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రహ్లాదరాయులను మహారథంపై ఆశీనులను చేసి పూజలు నిర్వహించి మంగళ హారతి ఇచ్చారు. నమో రాఘవేంద్ర నమో అంటు మహారథంను భక్తులు లాగారు. ఈ మహారథోత్సవం రాఘవేంద్ర సర్కిల్ వరకు ఊరేగింపు వెళ్లి తిరిగి మఠం చేరుకుంది. రథోత్సవం పై హెలికాప్టర్ నుండి పీఠాధిపతులు సుభుధేంద్రతీర్థులు పూల వర్షం కురిపించారు. ఇది భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో శ్రీ మఠం పరిసరాల్లో భక్తుల తో కిటకిటలాడింది.ఆకట్టుకున్న వివిధ వేషధారణలు :- ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని వివిధ రకాల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీ నివాసరావు, వెంకటేష్ జోషి , సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి , ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేష్ కోనాపూర్ , ధార్మిక అధికారి శ్రీ పతిచార్ పీఆర్వో పురానిక్ రాఘవేంద్ర , జేపి ప్రహ్లాదస్వామి , సంస్కృత విద్యాపీఠం ప్రిన్సిపాల్ వాదిరాజచార్, మఠం అధికారులు పాల్గొన్నారు.రథోత్సవం లో పాల్గొన్న టీడీపీ నేతలు:- పీఠాధిపతులు శ్రీ సుభుధేంద్రతీర్థుల ఆదేశానుసారం రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలలో బాగంగా మహారథోత్సవం లో టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి , టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి , టీడీపీ మండల కన్వీనర్ పన్నగా వెంకటేష్ స్వామి , టీడీపీ యువ నాయకులు రాజారెడ్డి , వేరు వేరు సమయాలలో వచ్చారు. వీరి కి మఠం అధికారులు స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం వసంత , మహారథోత్సవం లో పాల్గొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వీరి కి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆశీర్వాదించారు. , టీడీపీ మండలాధ్యక్ష్యుడు ఎస్ యం గోపాల్ రెడ్డి , మాధవరం అమర్నథ్ రెడ్డి , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నభీమ , అశోక్ రెడ్డి, వట్టెప్ప నరసింహ , ఎల్లారెడ్డి , అబ్దుల్ , తదితరులునాయకులుభారీ పోలీసు బందోబస్తు :- ఆరాధనోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు , పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య , అధ్వర్యంలో మంత్రాలయం సిఐ దస్తగిరిబాబు రామాంజులు , ఎస్సై లు మల్లికార్జున , విజయకుమార్ , శివాంజల్ పర్యవేక్షణ లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## రిమ్స్ లో పూర్తిస్థాయి వైద్యులను ఎప్పటిలో నియమిస్తారు

మెలియాపుట్టి/శ్రీకాకుళం, శివ సూర్య, ఆగస్టు 31: రిమ్స్ లో పూర్తిస్థాయి వైద్యులను, వైద్య సిబ్బందిని ఎప్పటిలోగా నియమిస్తారో కేంద్ర పౌర విమాన యన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిమ్స్ వద్ద నిరసన కార్యక్రమం లో రాజకీయాలు లేకుండా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించాలని, రిమ్స్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రిమ్స్ ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా ప్రమోట్ చేస్తామని ఎన్ని కల్లో హామీ ఇచ్చి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఎందుకు అమలు చేయలేదని ప్రజలకు సమాధానం చెప్పాలని కేంద్ర మంత్రి గార్ని ప్రశ్నించారు, రిమ్స్ లో వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో వైద్య మందక పేషెంట్లు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్క లేదా అని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా రిమ్స్ కు వస్తున్న పేషెంట్లకు ముందు బిల్లులు ఇవ్వలేని వాళ్ళు, సంవత్సరాల తరబడి వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయలేని వారు మీరు అభివృద్ధి కోసం మాట్లాడుతారు. మీరు అభివృద్ధి కోసం మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.రిమ్స్ ఆస్పత్రిలో నాడు 350 బెడ్స్ కు ఎంత మంది సిబ్బంది ఉన్నారో నేడు 900 బెడ్స్ కు సంఖ్య పెరిగినా అదే సిబ్బంది ఉన్నారని, దీనివలన పేషెంట్స్ కు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐ సి యు కేర్ లో కనీసం ఏ సి లు కూడా పనిచేయడం లేదని, ప్రతి బెడ్డు కు వెంటిలేటర్ మోనిటిర్స్, ఇన్ ఫ్యూజన్ ఉండాలని ఇవి ఏమీ లేకపోవడంతో సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిమ్స్ కు నిధులు ఎందుకు కేటాయించడం లేదో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును ప్రశ్నించారు. 41 మంది సిబ్బందికి నోటిఫికేషన్ వేసి రెండు సంవత్సరాలు గడిచినా పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. కొన్ని విభాగాలలో ఒకరు ఇద్దరు డాక్టర్స్ ఉన్నారని ఎండో కైనాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, పిడియా ట్రిక్ సర్జన్ మొదలు విభాగాలకు పూర్తి డాక్టర్స్ లేరని డాక్టర్స్ లేకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలా వైద్యం అందుతుందని టిడిపి కూటమిని వారు ప్రశ్నించారు. ఇదేనా మీరు చేస్తున్న అభివృద్ధి కనీసం వైద్యం కూడా అందజేయాలేని వాళ్లు మీరా అభివృద్ధి కోసం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. గుండె, కిడ్నీ, నరాలు, మూత్ర సంబంధ వ్యాధులు, మెదడు, వెన్నుముక, క్యాన్సర్, రేడియేషన్ థెరపీ తది తర విభాగాలలో వారంలో రెండు రోజులు మాత్రమే చూస్తారు ఇలా అయితే పేషెంట్స్ కు వైద్యం ఎలా అందుతుందని వారు ప్రశ్నించారు. డాక్టర్ స్కాన్ రాస్తే స్కాన్ చేయడానికి నెల రోజులు పడుతుంది, ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి కి ప్రభుత్వ వైద్య రంగాన్ని నెట్టింది. జిల్లా కేంద్రం ఆసుపత్రి పరిస్థితి ఇది అయితే మిగిలిన ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో అని వారు ప్రశ్నించారు. కొన్ని విభాగాలకు ఒకరు లేదా ఇద్దరు డాక్టర్స్ ఉన్నా వైద్య పరికరాలు లేకుండా వైద్యం ఎలా చేస్తారు అని ప్రశ్నించారు. క్యాత్ లేబ్ లేకపోతే కార్డియాలజీ డాక్టర్ ఎన్జియో గ్రామ్ ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు, యూరాలజీ, న్యూరో సర్జన్ థియేటర్స్ సంభందించిన వైద్య పరికరాలు లేవని అందునా వైద్యం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మరొకవైపున ఐశ్లేషన్ వార్డు కూడా లేదు అని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలకు సరైన వైద్యం అందక పేషెంట్స్ ప్రాణాలు గాలి లో కలిసి పోతున్నాయని వారు విమర్శించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి గా ప్రమోట్ చేయాలని, ఎన్నికల హామీలు అమలు చేయాలని, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, స్టాఫ్ నర్సులు, ఎఫ్ ఎన్ ఓ, ఎం ఎన్ ఓ, శానిటేషన్ సిబ్బందిని పెరిగిన బెడ్స్ కు అనుగుణంగా భర్తీ చేయాలని, వైద్య పరికరాలు వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల మద్దతుతో ఉద్యమాలు చేస్తామని వారన్నారు. ఈకార్యక్రమంలో పి ప్రసాద్, ఎం సత్యం, యం గోపి, కొత్త కోట అప్పారావు, పి చంద్ర రావు, నందోడు, ప్రవీన, చిన్నా రావు, చందు తదితరులు పాల్గొన్నారు.



SHIVA SURYA TELUGU DAILY RNI APTEL : 2023/88704
శివసూర్య
తెలుగు దిన పత్రిక



# ఉద్యోగుల సమస్యలపై అగ్గిమీద గుగ్గిలమైన

బాపట్ల జిల్లా ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ సి.హెచ్. సురేష్ బాబు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు ఉద్యమ కార్యాచరణ నోటీసు అందజేత



బాపట్ల, ఆగస్టు 31 రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఏపీజేఏసీ అమరావతి బాపట్ల జిల్లా చైర్మన్ సి.హెచ్. సురేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన ఆందోళన కార్యక్రమం ఉద్రిక్త వాతావరణం మధ్య హోరాహోరీగా సాగింది. వందలాది మంది ఉద్యోగులు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు తరలివచ్చి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తొలి దశ ఉద్యమ కార్యాచరణ నోటీసును జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన భారీ ధర్నాను ఉద్దేశించి జిల్లా జేఏసీ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగకుండా పోరాడుతున్న ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుపై మంత్రులు, అధికార ప్రతినిధులు చేస్తున్న వ్యక్తిగత వ్యాఖ్యలను బాపట్ల జిల్లా జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ సి.హెచ్. సురేష్ బాబు మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రజల, ఉద్యోగుల గొంతుకను ప్రభుత్వానికి వినిపించే సంఘం నేతల మీద వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావు, పైగా ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య అగాధం పెరుగుతుంది" అని హెచ్చరించారు. బొప్పరాజు కి ఎలాంటి రాజకీయ అజెండా లేదని, గత ప్రభుత్వ హయాంలోనూ ఉద్యోగుల కోసం ఆయన 92 రోజుల పాటు చారిత్రాత్మక పోరాటం చేశారని గుర్తుచేశారు. ఆయన అజెండా ఒక్కటేనని.. అది ఉద్యోగుల హక్కులు, సంక్షేమం మాత్రమేనని తేల్చిచెప్పారు. ప్రభుత్వాన్ని ఉద్యోగులు కొత్తగా ఏవీ అడగడం లేదని, తాము కష్టపడి పనిచేసి దాచుకున్న సొమ్మును, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను మాత్రమే అడుగుతున్నామని నాయకులు స్పష్టం చేశారు. 2018 నుండి రావాల్సిన జీతభత్యాల బకాయిలు, డీఏలు ఇప్పటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 నుండి అమల్లోకి రావాల్సిన పీఆర్సీ జాడే లేదని, పీఆర్సీ ప్రకటన ఆలస్యం అవుతున్న తరుణంలో వెంటనే 'మధ్యంతర భృతి' ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 5 కరవు భత్యాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేయకుండా చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల ఐక్యతతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, హక్కుల పరిరక్షణలో ఎలాంటి రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ పి. రజిని, కార్యదర్శి షేక్ హాజరాబేగం, జేఏసీ కో-చైర్మన్లు బి. ఓంకార్, కె. మురళి మోహన్ రెడ్డి, డి. శ్రీకాంత్, హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ. కృష్ణారావు, ఆర్డబ్ల్యూఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల బ్రహ్మారెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. రమేష్, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి. పెంచలయ్య, పి. కమలాకర్, వెటర్నరీ సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కాంట్రాక్ట్ ఒ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి యు. శకుంతల తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు."

# భూముల ఇచ్చే వారికి రిటర్నబుల్ ప్లాట్లు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ



గుంటూరు జిల్లా ఆగస్టు 31 అమరావతి రెండో విడత భూ సమీకరణలు భాగంగా భూములు ఇచ్చే వారికి రిటర్నబుల్ ప్లాట్లను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. తాడికొండ మండలం పెదపరిమిలో భూసమీకరణపై జరిగిన గ్రామసభలో తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక నగరంగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇందుకుగాను రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. భూ సమీకరణకు అందరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది రైతులు భూ సమీకరణకు భూములను అందిస్తే వెంటనే పనులను చేపట్టకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను చూపించడమే కాకుండా వాస్తవికంగా భూమిపైకి వచ్చి వాటి సరిహద్దులను సైతం చూపించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా ఆ మేరకు రిటర్నబుల్ ప్లాట్లను అందించడం జరుగుతుందని తెలిపారు. తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ భూ సమీకరణపై సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఒక గొప్ప కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెదపరిమిలో రైతుల సందేహాల నివృత్తికి గ్రీవెన్స్ ను నిర్వహించారు. భూముల అందించిన వారికి సంబంధిత పత్రాలను అందజేశారు. రైతుల సందేహాలను జిల్లా కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు అనధికారులు రైతులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలకు బాపట్ల జిల్లా కు అవార్డు

జిల్లా కలెక్టర్‌గా గవర్నర్ చేతుల మీదుగా మూడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం సంతోషంగా ఉంది

చిన్ననాటి కలలు నేడు సాకారం కావడం ఆనందంగా ఉంది

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి



బాపట్ల జిల్లా ఆగస్టు 31 చిన్నతనంలో కన్న కలలు నేడు సాకారం కావడం ఎంతో సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి., ఐ.ఏ.ఎస్., పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తాను చిన్నతనంలో చదువుకునే రోజుల్లో జిల్లా కలెక్టర్లు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న దృశ్యాలను టీవీలో చూసేవాడినని తాను కూడా భవిష్యత్తులో గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవాలని అప్పట్లో కలలు కన్నానని, ఆ కలలు నేడు సాకారం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సరం బాపట్ల జిల్లాలో అత్యధిక సంఖ్యలో రెడ్‌క్రాస్ సభ్యులను చేర్పించడంలో జిల్లా అధికారులు, సిబ్బంది సమిష్టిగా చేసిన కృషికి గుర్తింపుగా మరో గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం జిల్లా ఫ్లాగ్ డే ఫండ్‌కు అధిక మొత్తంలో నిధులు సేకరించడంలో చేసిన కృషికి గోల్డ్ మెడల్ లభించిందన్నారు. అదేవిధంగా, తిరుపతిలోని ఎస్‌వీఆర్ఆర్ ఆసుపత్రికి సంబంధించిన అన్ని రకాల ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయడంలో చేసిన కృషికి కూడా గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో గవర్నర్ చేతుల మీదుగా మూడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం తనకు వ్యక్తిగతంగా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులు తన ఒక్కరి కృషికి మాత్రమే కాకుండా, తనతో కలిసి పనిచేసిన అధికారులు, సిబ్బంది సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి అధికారి తన జీవితంలో కొన్ని లక్ష్యాలను, కలలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్ననాటి కలలను లక్ష్యాలుగా మార్చుకుని, అంకితభావంతో పనిచేస్తే వాటిని సాకారం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా అధికారులు కూడా తమ వృత్తిపరమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ వాటిని సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిల్లా పంచాయతీ అధికారి యల్.ప్రభాకర్ రావు, డి యం ఒ హెచ్ ఓ. డాక్టర్ ఎస్.విజయమ్మ,డి ఎఫ్ ఓ.పి.సౌజన్య,డిఆర్డీఏ, మెప్మా,డ్వామా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ సంస్థ పి డి లు,బి.సింగయ్య, ఆనంద్ సత్యపాల్, ఏ వి.విజయలక్ష్మి రాధమాదవి, వెంకటేశ్వరరావు, డి ఈ ఓ.శ్రీనివాస్ సింగ్,జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ.లక్ష్మి, ఏ పి ఎస్ ఆర్ టి సి,ఆర్ యం.విమల, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో శాశ్వత పరిష్కారం.

నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశం!




గుంటూరు ఆగస్టు 31 పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, పిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించి, అవి మరల పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ నగర పాలక సంస్థ విభాగాదిపతులను ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాదాన్యతనిస్తుందని, అధికారులు కూడా ప్రజల నుండి అందిన పిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై విభాగాధిపతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదుల పై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ద్వారా 49 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 21, రెవెన్యూ విభాగం 9, ప్రజారోగ్య విభాగం 5, ఉపా సెల్ విభాగం 2 , అకౌంట్స్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, ఏఓ తిరుపతి నాయుడు, మేనేజర్ బాలాజీ బాషా, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను సత్వరమే, పరిష్కరించాలి.

జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశం!




బాపట్ల జిల్లా ఆగస్టు 31 బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశించారు. ఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీదారుల వినతులను జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, రేపల్లె డీఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ స్వయంగా స్వీకరించారు. అత్తారింటి వేధింపులు, ఆర్థిక పరమైన మోసాలు, స్థల వివాదాలు తదితర సమస్యలపై 54 మంది అర్జీదారులు తమ విన్నపాలను అందజేశారు. ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి, త్వరితగతిన నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పీజీఆర్ఎస్ విభాగానికి పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్.ఐ లక్ష్మి రాజ్యం తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ద్వారా అర్జీదారులు శాశ్వత పరిష్కారం చూపాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశం!

గత వారంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన

భట్టిప్రోలు తహశీల్దార్ నాగరాజుకు ఘన సన్మానం!



బాపట్ల జిల్లా ఆగస్టు 31పి ఆర్ ఎస్ లో అర్జీదారులు అందజేసిన సమస్యలు అర్జీదారుల కు పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలను వింటూ వారి నుంచి డి యం ఒ హెచ్ ఓ,డాక్టర్ ఎస్.విజయమ్మ,డి ఎఫ్ ఓ. పి.సౌజన్య, ఇంచార్జి డి ఆర్ ఓ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, లతో కలసి అర్జీల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో అర్జీదారులు అందజేసిన సమస్యలు అర్జీదారుల కు పరిష్కరం చూపాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. పి ఆర్ ఎస్ లో ప్రజల అందజేసే సమస్యల కు సంబంధించి అర్జీదారులతో సంబంధిత అధికారులు మాట్లాడి వారి సమస్యలను పరిష్కరం చేయాలన్నారు. ఈరోజు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 152 మంది అర్జీదారు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని తెలిపారు.అర్జీదారుల తో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వారికి పరిష్కారం చూపాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎలక్షన్స్,వ - ఆఫీస్,పి యం సూర్య గర్,రెడ్ క్రాస్,సైనిక సంక్షేమ వంటి అంశాలపై జిల్లా అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వారంలో పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన భట్టిప్రోలు మండల తహశీల్దార్ నాగరాజు ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఇంచార్జి డి ఆర్ ఓ ఘనంగా సత్కరించి, శాలువలు కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. వచ్చిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించిన తదుపరి నాణ్యతతో పరిష్కరిస్తున్నామని తహశీల్దార్ కలెక్టర్ కు తెలియజేసారు. పరిష్కార మార్గంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా అవార్డు దక్కిందన్నారు. అధికారులు, సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి యం ఒ హెచ్ ఓ.డాక్టర్ ఎస్.విజయమ్మ, డి పి ఓ.యల్.ప్రభాకర్ రావు, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా, గృహ నిర్మాణ సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, బి.సింగయ్య, విజయలక్ష్మి, ఆనంద్ సత్య పాల్, వెంకటేశ్వర రావు,రాధమాదవి,డి ఈ ఓ.శ్రీనివాస్, మార్క్ పేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి, ఆర్ టి సి ఆర్ యం.విమల, జి యం.డి ఐ సి.రామకృష్ణ, జిల్లా ఖజానా అధికారిణి పద్మావతి,జిల్లా పౌర సరఫరాల శాఖ డి ఎస్ ఓ.జగన్మోహన్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్ ,బి.సి. శాఖల అధికారులు శివలీల,జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి, మత్స్య శాఖ ఏ డి గాలిదేవుడు,ఏ పి ఎస్ పి డి సి యల్,ఆంజనేయులు, భూ రికార్డ్స్ ఏ డి,సాంబశివరావు, జిల్లా ట్రెజరీ అధికారిణి పద్మావతి,సర్వ శిక్ష అభియాన్ పి ఓ.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ



గుంటూరు జిల్లా ఆగస్టు 31 ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారం నాణ్యతతో కూడినదై ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం అర్జీలను అందజేస్తుంటారని వారి అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యంకాని అంశాలపై స్పష్టమైన కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ ఎన్ ఎస్ కె ఖాజావలి, డ్వామా పిడి శంకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి, డి పి ఓ సాయి కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సత్యనారాయణ, డిటిసి సీతారామి రెడ్డి , జిల్లా ఉపాధి కల్పనా అధికారి అభినవ్ ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల ఓటరు జాబితాపై గ్రామ సభలు నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

గుంటూరు జిల్లా ఆగస్టు 31 గ్రామ పంచాయతీల ఓటరు జాబితాపై గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తుది ప్రచురణ సోమవారం (ఆగస్టు 31) చేయడం జరిగిందన్నారు. ఎస్.సి, ఎస్.టి ఓటర్లకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 2వ తేదీ నాటికి విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు పట్ల ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యాలు ఉండరాదని అన్నారు. అసౌకర్యాలు ఉంటే అందుకు ఎం.పి.డి.ఓలు బాధ్యత వహిస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రజల సంతృప్తి పెరగాలని, ఇందుకు సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది శ్రద్ధ వహించాలని అన్నారు. శాఖల వారీగా సేవలు, లోపాలు గుర్తించి వాటిని సరిదిద్దాలని స్పష్టం చేశారు. ఉన్న వసతులు సక్రమంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆధార్ - ఇ కెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ భూపరిమితి చట్టం కింద ఉన్న కేసులను శుక్రవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. యానాది కులం చిన్నారులకు ఆధార్ త్వరితగతిన జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రీన్ గుంటూరులో నాటిన ప్రతి మొక్క బ్రతకాలని స్పష్టం చేశారు. నియోజక వర్గాల, మండల ప్రత్యేక అధికారులకు వారు తనిఖీ చేయాల్సిన అంశాలపై యాప్ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న అర్జీలు పక్కాగా, సంతృప్తికరంగా పరిష్కారం కావడానికి కృషి చేయాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా దాదాపు 75 శాతం వరకు విచారణ పూర్తి అయిందన్నారు. మంగళగిరి, తాడికొండలలో ఇంకా వేగవంతం కావాలని స్పష్టం చేశారు. క్లెయిమ్ లను బూత్ స్థాయి అధికారుల వారీగా విచారణ చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే చేయడమే కాకుండా డేటా పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా ఎస్.జి.ఎస్.డబ్ల్యు అధికారి ఆర్.రామలింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవం గా నందికోళ్ల సేవ.





గట్టు (శివసూర్య )గద్వాల జిల్లా గట్టు మండలం మండలం మాచర్ల గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా మూడవ సోమవారం శ్రీ శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారి నంది కోళ్ల సేవ అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, గ్రామ సర్పంచ్ వజ్రమ్మ తిమ్మప్ప, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మఠంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యురప్ప



మంత్రాలయం , ఆగస్టు 31, శివ సూర్య;- రాఘవేంద్రస్వామి 355 వ సప్తరాత్రోత్సవాల్లో సందర్భంగా ఉత్తరారాధనను పురస్కరించుకుని ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప సోమవారం వచ్చారు వారికి మఠం ఏఏఓ మాధవ్ శెట్టి , మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, సహాయ మేనేజర్ ఐపీ నరసింహస్వామి , పీఆర్వో పురానిక్ రాఘవేంద్ర లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ముందుగా వారు గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేష వస్త్రము కప్పి , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. వారి వెంట మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు ఎస్ఐ మల్లికార్జున మఠం అధికారులు పాల్గొన్నారు

శివసూర్య తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

# 2 నిమిషాల వినోదం

## మైక్రోడ్రామాలకు పెరుగుతున్న వ్యూయర్స్
## భారత్‌లో 10 కోట్లకు చేరిన వీక్షకులు
## అమెజాన్, జీ గ్రూప్ సైతం ఈ రంగంలోకి..

మైక్రో డ్రామా.. భారత్‌లో ఇటీవలి కాలంలో 'తెర'పైకి వచ్చిన నూతన వినోద సాధనం. మొబైల్ ఫోన్‌లో వీక్షించేందుకు వీలుగా రూపొందుతున్న ఈ 1-2 నిమిషాల చిన్న వీడియోలు ఇప్పుడు మన దేశంలో సంచలనం సృష్టిస్తున్నాయి. కామెడీ, క్రైమ్, రొమాన్స్, రివెంజ్, ఫాంటసీ.. జానర్ ఏదైనా రీల్స్, షార్ట్స్ స్థానాన్ని మైక్రో డ్రామాలు భర్తీ చేస్తున్నాయి. డెస్క్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్.. వేదిక ఏదైనా ప్రపంచవ్యాప్తంగా యూజర్ల వీక్షణ తీరుతెన్నులు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. మొబైల్ తెరపై గంటల కొద్దీ ఒకే వీడియోను చూడటం పాత కాలం. జెన్ ఆల్ఫా, జెన్-జీ, మిలీనియల్స్, జెన్-ఎక్స్.. తరం ఏదైనా స్క్రీన్‌ను వేగంగా స్క్రోల్ చేస్తున్నారు. అంటే స్క్రీన్‌పై ఉన్న వీడియోను తక్కువ సమయంలోనే స్క్రోల్ చేసి మరో వీడియోను చూస్తున్నారు. ఇటువంటి వారి కోసమే రీల్స్, షార్ట్స్ మాదిరిగా మైక్రోడ్రామా వీడియోలు వెల్లువెత్తుతున్నాయి. చైనాలో మొదలైన మైక్రో డ్రామా ఫీవర్ మన దేశానికీ పాకింది. భారత్‌లో మైక్రో డ్రామా వ్యూయర్స్ సంఖ్య 10 కోట్లు ఉన్నట్టు అంచనా. ఆర్మాక్స్ మీడియా ప్రకారం వీరిలో 55 శాతానికిపైగా వీక్షకులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు కావడం గమనార్హం. దిగ్గజ సంస్థలూ ఎంట్రీ..: మెలో డ్రామా, కొరియన్ డ్రామాలు చాలాకాలంగా భారతీయుల వినోదంలో భాగమయ్యాయి. ఇప్పుడు మైక్రో డ్రామాల వంతు వచ్చింది. సిరీస్‌లోని అన్ని ఎపిసోడ్స్‌నూ వీక్షించేంతగా ఈ వీడియోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంకేముంది డబ్బులు చెల్లించి మరీ జనం ఆస్వాదిస్తున్నారు. మైక్రోడ్రామాలను ప్రసారం చేసేందుకు మన దేశంలో ప్రత్యేక యాప్స్ కూడా అందుబాటులోకి వచ్చాయంటే వీటికి ఉన్న క్రేజ్ అర్థం చేసుకోవచ్చు. పైగా అమెజాన్, జీ గ్రూప్ వంటి దిగ్గజాలూ ఈ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. మైక్రో డ్రామాల చిత్రీకరణకు తక్కువ వ్యయం అవుతుంది. వీటితో కంటెంట్ క్రియేటర్లకు ఆదాయాలు మెరుగ్గా ఉంటాయి. బాక్సాఫీస్‌ను దాటి..: అతి తక్కువ నిడివితో, సీరియళ్ల రూపంలో వీడియో కథనాలు కోవిడ్%-%19 మహమ్మారి సమయంలో చైనాలో ద్వాంజూగా ఉద్భవించాయి. ప్రస్తుతం ఇవి చైనా బాక్సాఫీస్ కలెక్షన్లను దాటడం ఆశ్చర్యం కలిగించే అంశం. చైనాలో 66 కోట్ల మంది ఈ మైక్రో వీడియోలను వీక్షిస్తున్నట్టు సమాచారం. ఈ విభాగం ఆ దేశ వినోద పరిశ్రమకు ఏటా 7 బిలియన్ డాలర్ల కాసులు కురిపిస్తోంది.

**ఇంటర్నెట్ వినోదం.. 31.3 కోట్లు**

కేవలం ఇంటర్నెట్ ఆధారిత వినోదం ఆస్వాదిస్తున్న వీక్షకుల సంఖ్య మన దేశంలో 31.3 కోట్లు ఉన్నట్టు అంచనా. వీరిలో నాలుగింట మూడు వంతులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కావడం విశేషం. కేబుల్, శాటిలైట్, ఓవర్ ద ఎయిర్ ద్వారా ప్రసారమయ్యే సంప్రదాయ టీవీ వీక్షణానికి వీరు దూరం. గత ఏడాదితో పోలిస్తే డిజిటల్ ఆడియెన్స్ సంఖ్య 30 శాతం పెరిగిందని కాంటార్ తన మీడియా కాంపాస్ నివేదికలో వెల్లడించింది.

**అవీ ఇవీ...**

' చైనా తరువాత మైక్రో డ్రామా వీక్షకుల సంఖ్యలో అమెరికా, దక్షిణ కొరియా, ఇండోనేసియా, జపాన్ పోటీపడుతున్నాయి. ఆరో స్థానంలో భారత్ నిలిచింది. 2030 నాటికి మైక్రో డ్రామా పరిశ్రమ వార్షిక విలువ భారత్‌లో 5 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. 18-35 ఏళ్ల వయసున్నవారు అత్యధికంగా మైక్రో డ్రామాలను వీక్షిస్తున్నట్లు జీ గ్రూప్ కంపెనీ బులెటిన్ చెబుతోంది. సంప్రదాయ ఓటీటీ షోలతో పోలిస్తే మైక్రోడ్రామాల రూపకల్పనకు సమయం 80% ఆదా అవుతుందన్నది నిపుణుల మాట. భారత్‌లో 70 కోట్ల మంది చేతుల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. రోజుకు సగటున 5 నుంచి 7.4 గంటలు మొబైల్‌లో గడుపుతున్నారు. సింహభాగం వాటా వీడియోలదే. ఈక్విటీ పరిశోధన, బ్రోకింగ్ సంస్థ బెర్న్‌స్టీన్ రీసెర్చ్ ప్రకారం.. భారత్‌లో ద్వితీయ శ్రేణి నగరాల్లో కస్టమర్లు నెలకు 35-40 జీబీ ఇంటర్నెట్ డేటాను ఉపయోగిస్తున్నారు. ఇది మెట్రో నగరాల్లోని వినియోగదారుల కంటే 30 శాతం ఎక్కువ. 86% భారతీయులు మైక్రోడ్రామాలతోసహా ఓటీటీలో కంటెంట్ కోసం మొబైల్ డేటా వాడుతున్నారు.

# బీమాలో సంపూర్ణ ఎఫ్‌డీఐ




భారత బీమా రంగంలో విదేశీ సంస్థలు పూర్తి స్థాయిలో ప్రవేశించటానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఈ విషయంలో రెండు దశాబ్దాలుగా ఎడతెగకుండా సాగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కివచ్చాయి. 'సబ్‌కా బీమా సబ్‌కీ రక్షా' పేరిట పార్లమెంటులో రంగప్రవేశం చేయబోతున్న బీమా చట్టాల సవరణ బిల్లు... 1938నాటి బీమా చట్టానికీ, 1956నాటి జీవితబీమా కార్పొరేషన్ చట్టానికీ, 1999 నాటి బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) చట్టానికీ సమూలమైన మార్పుల్ని ప్రతిపాదిస్తోంది. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను ప్రస్తుతం వున్న 74 శాతం నుంచి 100 శాతానికి పెంచటానికి ఈ బిల్లు అనుమతిస్తోంది. కేంద్రంలో పాలకులెవరైనా, వారి రాజకీయ విశ్వాసాలూ, నాయకత్వం వహిస్తున్న కూటములూ ఏవైనా ఎఫ్‌డీఐను పూర్తి స్థాయిలో అనుమతించాలన్న విషయంలో అందరిదీ ఒకటే స్వరం. బీమా రంగంలో విదేశీ సంస్థలకు తలుపులు బార్లా తెరవాలని సంపన్న దేశాల నుంచి ఎప్పటినుంచో ఒత్తిళ్లు ఉన్నాయి. మన బీమా రంగంలో ప్రైవేటు సంస్థలున్నా సామాన్య పౌరులు పబ్లిక్ రంగ సంస్థ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ)ను విశ్వసించిన స్థాయిలో వాటిని నమ్మరు. అందుకే మార్కెట్‌లో ఇప్పటికీ దాని భాగస్వామ్యం దాదాపు 65 శాతం. అలాగని చొరవగా దూసుకెళ్లటంలో అదింకా వెనకబడి వున్నదనీ ఆర్థిక రంగ నిపుణులంటారు. పోటీ పెరిగితే ఇది మారుతుందనీ, వినియోగదారులు లాభపడతారనీ వారి వాదన. మన జీవిత బీమా రంగం వాటా జీడీపీలో 3.2 శాతం. వాస్తవానికి ఇది 2023-24 ఆర్థిక సంవత్సరంలో మరింత కిందకు పోయి 2.8 శాతం దగ్గర ఆగింది. విదేశాల్లో ఈ రంగం వాటా 6.5 శాతం. విదేశీ సంస్థలను అనుమతించటాన్ని వ్యతిరేకించేవారు అవి లాభార్జన దృష్టితో ఉంటాయని విమర్శిస్తారు. దేశీయ పొదుపు దేశాభివృద్ధికి కాక విదేశీ సంస్థలకు పోతుందని... పేదరికం ప్రబలంగా ఉన్న మనలాంటి దేశంలో సంక్షోభ కాలంలో ఆసరాగా నిలబడకపోతే ఎలా అన్నది వారి ప్రశ్న. అనుకున్నట్టు లాభాలు రాకపోతే సంస్థలు దివాలా తీసే, నిష్క్రమించే అవకాశం ఉండదా అనే సందేహాలున్నాయి. ఐఆర్‌డీఏఐ వంటి నియంత్రణ సంస్థ ఉండగా ఆ భయాలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం డేటా చౌర్యం కూడా సమస్యే! ప్రైవేటు సంస్థల్లో తగిన నియంత్రణ లేని కారణంగా ఖాతాదారుల డేటా బయటకు పోతోందని, అందువల్ల మోసగాళ్ల బెడద ఎక్కువైందని బీమా రంగాన్ని ప్రైవేటీకరించటాన్ని వ్యతిరేకించే సంస్థలు ఆరోపిస్తున్నాయి. 2047కల్లా పౌరుల్లో ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం చేరాలన్నది ఐఆర్‌డీఏఐ లక్ష్యం. అలాగే ఆరోగ్యం, ఆస్తి తదితరాలకు సైతం బీమా చేయించుకునేలా ప్రచారం చేయాలని ఆ సంస్థ కంకణం కట్టుకుంది. విదేశీ సంస్థల్ని అనుమతించటానికి చాన్నాళ్లుగా మన ప్రభుత్వాలు హైరానా పడుతున్నాయి. తొలిసారి వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1999లో ఐఆర్‌డీఏఐ చట్టాన్ని తీసుకొచ్చి ఆ రంగంలో 26 శాతం ఎఫ్‌డీఐలకు తొలిసారి అనుమతించింది. ఆ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, 2004లో తన నేతృత్వంలోని యూపీఏ అధికారంలోకి రాగానే దాన్ని 49 శాతానికి పెంచే ప్రయత్నం చేసింది. అప్పట్లో యూపీఏకు బాసటగా ఉన్న వామపక్షాలు ఆ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. కారణం ఏమైతేనేం ఈ ప్రతిపాదన ముందుకు కదల్లేదు. వారితోపాటు విపక్షంలోఉన్న బీజేపీ సైతం గట్టిగా వ్యతిరేకించింది.

కేంద్రంలో 2014లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే అధికారంలోకొచ్చిన వెంటనే పాత ప్రతిపాదన దుమ్ము దులిపింది. ఏడాదికల్లా దాన్ని 49 శాతానికి, మరో ఏడేళ్లకు 74 శాతానికి విస్తరించింది. బీమా సంస్థల్లో విదేశీ భాగస్వాముల వాటా పరిమితమే గనుక భయాందోళనలు అనవసరమని ఇన్నాళ్లూ ప్రభుత్వాలు చెబుతూవచ్చాయి. ఇప్పుడది 100 శాతానికి చేరింది గనుక తగిన జాగ్రత్తలూ, నియంత్రణలూ అవసరం. బిల్లు పార్లమెంటు పరిశీలనకొచ్చినప్పుడు, అందులోని లోటుపాట్లేమిటో, ఇంకా చేయాల్సిందేమిటో చెప్పగలిగే దిశగా ఆరోగ్యవంతమైన చర్చ జరగాలి. దేశీయ పొదుపు కాస్తా అన్యుల చేతుల్లోపడితే, వారు సక్రమంగా నిర్వహించటంలో విఫలమైతే సామాన్యులకు తీరని నష్టం కలుగుతుంది.

## దేశంలో ప్రమాదకర స్థాయిలో వాయు కాలుష్యం
## శ్వాసకోశ సమస్యల బారిన పడుతున్న ప్రజలు
## ఏటా 15 లక్షల మరణాలు సంభవిస్తున్నట్లు చెబుతున్న అధ్యయనాలు
## దేశ ప్రజల సగటు ఆయుర్దాయం 3.5 ఏళ్లు తగ్గినట్లు షికాగో వర్సిటీ అధ్యయనంలో వెల్లడి

# పొగబట్టిన కాలుష్యం!



దేశంలో రోజురోజుకూ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లోని ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. తీవ్ర శ్వాసకోశ సమస్యలతో 2022-24 మధ్య ఢిల్లీలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రులకు 2 లక్షల కంటే ఎక్కువ మంది బాధితులు వచ్చారంటే కాలుష్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్‌లో ప్రచురితమైన 2024 అధ్యయనం ప్రకారం దీర్ఘకాలం కలుషితమైన గాలిని పీల్చడం వల్ల భారత్‌లో ఏటా 15 లక్షల మంది మరణిస్తున్నారు. వాయు కాలుష్యం వల్ల దేశ సగటు ఆయుర్దాయం 3.5 ఏళ్లు తగ్గిందని షికాగో విశ్వవిద్యాలయం 2025 ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ (ఏక్యూఎల్ఐ) వెల్లడించింది. గాలి నాణ్యతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పర్టిక్యులేట్ మ్యాటర్-2.5 (పీఎం) ఒక్కో క్యూబిక్ మీటర్‌కు 40 ్రమైక్రోగ్రాముల వరకు ఆమోదయోగ్యం. అంటే గాలిలో 2.5 మైక్రోమీటర్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసంతో కలిసిన దుమ్ము, ధూళి, పొగ కణాలు అన్నమాట. గాలిలో ఈ కణాలు ఎన్ని ఎక్కువగా ఉంటే వాయు కాలుష్యం అంత తీవ్రంగా ఉన్నట్లు లెక్క.

### ఏడాది పొడవునా..

దేశంలో వాయు నాణ్యత సంక్షోభం అంతకంతకూ విస్తృతమవుతోంది. ఈ ఏడాది 256 నగరాలు, పట్టణాల్లో పరీక్షలు జరపగా 150 కేంద్రాల్లో వాయు కాలుష్యం నిర్దేశిత ప్రమాణాలను మించిపోయిందని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ నివేదిక తెలిపింది. చాలా మంది పట్టణవాసులకు అనారోగ్యకర లేదా ప్రమాదకర గాలిని పీల్చడం ఏడాది పొడవునా నిత్యకృత్యంగా మారింది. 2025లో ఢిల్లీలో పీఎం%-%2.5 స్థాయి రోజుకు క్యూబిక్ మీటర్‌కు 107-130 మైక్రోగ్రాములుగాట నమోదైంది. ఇది దేశంలో ఒక రోజు పరిమితి అయిన 60 మైక్రోగ్రాములు, డబ్ల్యూహెచ్ఓ నిర్దేశిత 15 మైక్రోగ్రాముల కంటే చాలా ఎక్కువ.

### తగ్గుతున్న ఆయుర్దాయం..

దేశంలో 46% మంది ప్రజలు పీఎం-2.5 స్థాయి కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని ఏక్యూఎల్ఐ నివేదిక తెలిపింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రజలు 4.74 ఏళ్ల ఆయుర్దాయం కోల్పోతున్నారని పేర్కొంది. డబ్ల్యూహెచ్ఓ నిర్దేశించిన కఠినమైన మార్గదర్శకాలను పాటిస్తే ఆయుర్దాయం 9.4 నెలలు పెరుగుతుందని అంచనా వేసింది.

### ఎనిమిదిలో ఒకటి..

వాయు కాలుష్యానికి సంబంధించిన మరణాలను భారత్‌లో లెక్కించడం లేదని గ్లోబల్ క్లైమేట్, హెల్త్ అలయన్స్ చెబుతోంది. క్రమబద్ధమైన విధానాలు లేకపోవడమే అందుకు కారణమని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా అకాల మరణాలకు వాయు కాలుష్యం రెండో ప్రధాన కారణమని స్టేట్ ఆఫ్ గ్లోబల్ ఎయిర్ నివేదిక-2025 తెలిపింది. అన్ని దేశాల్లో కలిపి 2023లో 79 లక్షల మరణాలు వాయు కాలుష్యం వల్ల సంభవించాయని పేర్కొంది. అందులో పీఎం-2.5 స్థాయి కాలుష్యానికి గురై 49 లక్షల మంది మృతిచెందారని తెలిపింది.

### తగ్గిన సూర్యకాంతి..

1993-2022 మధ్యకాలంలో గాలిలోని దుమ్ము, ధూళి కారణంగా దేశంలో సూర్యకాంతి దాదాపు 13% తగ్గింది. మేఘాలు అదనంగా 31-44% సూర్యకాంతి క్షీణతకు కారణమయ్యాయని ఐఐటీ కాన్పూర్‌లోని వాతావరణ శాస్త్రవేత్త సచ్చిదానంద్ త్రిపాఠి తెలిపారు. సూర్యకాంతి తగ్గితే వ్యవసాయం, సౌర శక్తితోపాటు రోజువారీ జీవితాలపైనా ప్రభావం చూపుతుందని వివరించారు. ఫొటోవోల్టాయిక్ సిస్టమ్స్‌ను బట్టి సౌర విద్యుత్ ఉత్పత్తి 12-41% పడిపోతుందని చెప్పారు.

### బీజింగ్ ఒక ఉదాహరణ..

చైనాలోని బీజింగ్ 20 ఏళ్ల క్రితం ప్రపంచ పొగమంచు రాజధానిగా పేరొందింది. కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా బొగ్గు ఆధారిత బాయిలర్స్‌ను మూసివేయడం, ప్రజారవాణా, పర్యావరణ అనుకూల వాహనాలను ప్రోత్సహించడం, సాంకేతిక సంస్కరణలు, ఆవిష్కరణలు, గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం వంటి చర్యలను చైనా సర్కారు యుద్ధప్రాతిపదికన చేపట్టింది. ఫలితంగా పీఎం-2.5 స్థాయి 2013లో ఒక్కో క్యూబిక్ మీటర్‌కు 72గా ఉండగా గతేడాది 29.3 ్రమైక్రోగ్రాములకు తగ్గిపోవడం విశేషం.

# 'ఉపాధి'కి కొత్త రూపు!



గ్రామీణ ప్రాంతాల్లో కాయకష్టం చేయగలిగేవారికి ఏడాదికి కనీసం వంద రోజుల పని దినాలు కల్పించేందుకు ఇరవయ్యేళ్ల క్రితం తీసుకొచ్చిన 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' కనుమరుగు కావటానికి రంగం సిద్ధమైంది. దాని స్థానంలో తీసుకురాదల్చిన 'వికసిత భారత్ రోజ్‌గార్ అజీవికా మిషన్ గ్రామీణ్' (వీబీ-జీ రాం జీ) బిల్లు పార్లమెంటులో రంగప్రవేశం చేసింది. అమలులో ఉన్న పథకం కన్నా ఇది అనేక రెట్లు మేలైనదని కేంద్రం చెబుతోంది. ఆ మాటెలా ఉన్నా ప్రతి పథకమూ హిందీ భాషా పదాల మేళవింపుతో ఉండటం, పదాది అక్షరాలతో గుర్తుండిపోయే పదం వచ్చేలా రూపొందించటం ఎన్డీయే ప్రభుత్వ ప్రత్యేకత. ఈసారైతే గ్రామాల్లో ప్రతి పేద కుటుంబమూ 'జీ రాం జీ' అని స్మరించుకునేలా వాటంగా రూపుదిద్దారు. మహాత్మా గాంధీ పేరు తొలగించారు. పార్టీల మధ్య వాదప్రతివాదాల సంగతెలా ఉన్నా సాధారణ జనం పథకం పేరు కన్నా ప్రయోజనం ఏమేరకన్నదే ప్రధానంగా చూస్తారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన నేపథ్యం ఒకింత విషాదకరమైనది. 'పల్లె కన్నీరు బెడుతుందో...' అంటూ ప్రజాకవి గోరటి వెంకన్న రాసిన పాట అప్పటి పరిస్థితుల్ని ప్రభావవంతంగా చూపింది. వరస కరువులతో, ఆర్థిక సంస్కరణలతో కుదేలై గ్రామీణ భారతం తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న రోజులవి. రైతుల ఆత్మహత్యలు, ఉపాధి కరువై వలసపోవటాలు, చేతివృత్తులు దెబ్బతినటం రివాజయ్యాయి. దేశంలో అనేక జిల్లాలు ఆకలితో అలమటించాయి. అప్పుడు కేంద్రంలో అధికారంలోకొచ్చిన యూపీఏ ప్రభుత్వం 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' తీసుకొచ్చింది. 2006 నుంచి దశలవారీగా అమలు ప్రారంభించింది. పని చూపాలని కోరితే పక్షం రోజుల్లో పని కల్పించటం లేదా నిరుద్యోగ భృతి కల్పించటం, ఉపాధిని దయాధర్మ భిక్షంగా కాక, హక్కుగా గుర్తించటం, కూలీల్లో మూడోవంతు మంది తప్పనిసరిగా మహిళలుండాలనే షరతు, నివాస స్థలానికి అయిదు కిలోమీటర్ల లోపునే పనిచూపటం, అంతకు మించితే అదనపు వేతనం చెల్లించటం దాని ప్రత్యేకతలు. ప్రపంచంలోనే అతి పెద్ద ఉపాధి కల్పనా పథకమది. పల్లెసీమల్లో ఈ పథకం కింద రహదారులు, చెరువుల్లో పూడిక తీయటం, భూసార పరిరక్షణ, నీటిపారుదల సదుపాయాల మెరుగు వగైరా పనులు చేయించటానికి వినియోగించారు. అయితే లోపాలు లేవని కాదు. ఈ పథకం వల్ల తమకు కూలీల లభ్యత తగ్గిందని రైతుల ఫిర్యాదు. అలాగే వేతనాల చెల్లింపులో ఆలస్యం, నిధుల అరకొర కేటాయింపు, అన్నిచోట్లా ఒకేలా అమలు చేయకపోవటం, బయటి రేట్లతో పోలిస్తే వేతనాలు తక్కువ ఉండటం వగైరాలు సమస్యలు. వీటిని 'జీ రాం జీ' పరిష్కరిస్తుందా? వంద రోజులు కాదు... 125 రోజులు ఉపాధి గ్యారెంటీ అంటున్నది కొత్త పథకం. సాగు పనులు జోరుగా ఉండే రెండు నెలలూ దీన్ని తాత్కాలికంగా నిలిపేస్తారు. ఈశాన్య రాష్ట్రాలూ, కశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ వగైరాలు మినహా మెజారిటీ రాష్ట్రాలు ఈ పథకంలో 40 శాతాన్ని భరించాల్సి రావటం ఇందులోని ప్రధాన సమస్య. ఇంతవరకూ ఇది 10 శాతం మాత్రమే. ఇకపై రాష్ట్రాలు ఏటా కనీసం రూ. 50,000 కోట్లు వెచ్చించాలి. పైగా ప్రతి ఏటా నిర్దిష్ట మొత్తంలో నిధులు కేటాయించటం, అంతకుమించి పెరిగితే రాష్ట్రాలే భరించాల్సి రావటం అదనపు సమస్య. రాష్ట్రాల ఆదాయ వనరులకు గండికొడుతూ అదనంగా ఇంత పెద్ద భారాన్ని మోపటం సరైందేనా? ఎన్డీయేను భుజాలకెత్తుకున్న జేడీ(యూ), టీడీపీ ఏమంటాయి? ఈ పథకం కూడా గతంలో మాదిరే హక్కు ప్రాతిపదికగా ఉంటుందంటున్నా నిధుల లేమితో ఆచరణలో ఆవిరి కాదా? గత అయిదేళ్లలో ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపు తగ్గుతున్నది. ఏటా ప్రవేశపెట్టే బడ్జెట్ గణాంకాలు ఆ సంగతి చెబుతున్నాయి. రాష్ట్రాలపై అదనపు భారం మోపితే పథకం నీరసిస్తుంది. రాష్ట్రాలకు కేటాయింపుల్లో కేంద్రం అనుసరించబోయే గీటురాళ్లేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. తమకేం అవసరమో రాష్ట్రాలు నిర్ణయించు కోవటానికి బదులు ఎక్కడెక్కడ ఖర్చు చేయాలో కేంద్రం నిర్దేశిస్తుంది. వికేంద్రీకరణ అవసరం నానాటికీ పెరుగుతుండగా అందుకు భిన్నమైన మార్గం సమర్థనీయం కాదు. మొత్తానికి దీనివల్ల ఒరిగేదేమిటో, కష్టనష్టాలేమిటో ముందుముందు తెలుస్తాయి.

శివసూర్య
SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక
మంగళవారం - 01 - సెప్టెంబర్ - 2026

# హీట్ బీటర్స్.. కూల్‌గా ఉంచే బెస్ట్ గాడ్జెట్స్!



వేసవిలో ఎండ ఎంత పెరిగినా, మిమ్మల్ని మాత్రం కూల్‌గా ఉంచే బెస్ట్ హెల్పర్సే ఈ చిన్న గాడ్జెట్స్! ఇవి వేసవి కాలంలో చాలా ఉపయోగపడతాయి. ధర కూడా కొంత తక్కువగానే ఉండటం గమనార్హం. వీటి గురించి మరిన్ని వివరాలు ఇక్కడ..

## చల్లని టచ్‌తో గ్లోయింగ్ స్కిన్!

వేసవిలో కూడా మీ ఫేస్ ఎప్పుడూ ఫ్రెష్‌గా, గ్లోయింగ్‌గా కనిపించాలని అనుకుంటున్నారా? అయితే ఈ చిన్న ఐస్ రోలర్ బ్యూటీ టూల్ మీ డైలీ స్కిన్ కేర్‌లో ఒక సూపర్ హెల్పర్ అవుతుంది. దీనిని ఫ్రిజ్‌లో కొద్దిసేపు పెట్టి, తర్వాత ముఖంపై నెమ్మదిగా రోల్ చేస్తే చల్లని థెరపీ లభిస్తుంది. ఇది ముఖానికి రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఇచ్చి, పఫీనెస్ తగ్గించడంలో, స్కిన్ మరింత ఫ్రెష్‌గా కనిపించడంలో సహాయపడుతుంది. సిలికాన్‌తో తయారైన ఈ రోలర్ మళ్లీ మళ్లీ వాడుకునేలా డ్యూరబుల్‌గా డిజైన్ చేశారు. నీళ్లు లేదా గ్రీన్ టీ, రోజ్ వాటర్ లాంటి వాటితో ఫ్రీజ్ చేసి మీకు నచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చు. ధర కేవలం రూ. 140 మాత్రమే!

## మెడలోనే రక్షణ కవచం!

బయట అడుగు పెడితే చాలు... దుమ్ము, ధూళి, పొగతో ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందా? అయితే వేరబుల్ పోర్టబుల్ ఎయిర్ ప్యూరిఫైయర్ మీ దగ్గర ఉండాల్సిందే! ఇది మీ మెడలో ఉంటే చాలు, మీరు ఎక్కడికి వెళ్లినా చల్లని, స్వచ్ఛమైన గాలి మీ వెంటే ఉంటుంది! గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలను, పొగను సెకన్లలో తొలగించి, ఇది గాలిని 99 శాతం స్వచ్ఛంగా మారుస్తుంది. పైగా ఫిల్టర్ మార్చాల్సిన అవసరం లేకుండా సులభంగా వాడుకునేలా డిజైన్ చేశారు. ట్రావెల్‌లో, ఆఫీస్‌లో లేదా బయట ఎక్కువసేపు ఉండాల్సిన వారికి ఇది ఒక స్మార్ట్ సపోర్ట్. ధర కేవలం రూ. 3,200.

## కూల్‌గా గేమ్ ఆడండి!

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు లేదా వీడియోలు ఎక్కువసేపు చూస్తుంటే ఫోన్ వేడెక్కి స్లో అవుతుందా? అయితే ఈ చిన్న 'ఫోన్ కూలర్' మీకు ఒక సూపర్ సొల్యూషన్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జత చేస్తే చాలు, వేడి త్వరగా తగ్గించి ఫోన్‌ను కూల్‌గా ఉంచుతుంది. రెండు పవర్ మోడ్స్ ఉండటంతో అవసరానికి తగ్గట్టు కూలింగ్ లెవల్‌ను ఎంచుకోవచ్చు. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ లేదా లాంగ్ కాల్స్ సమయంలో ఇది మంచి సపోర్ట్‌గా ఉంటుంది. చిన్న సైజ్‌లో ఉండటం వల్ల ఫోన్ పట్టుకున్నప్పుడు ఏ అసౌకర్యం కలగదు. పైగా ఎక్కువ శబ్దం చేయకుండా నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ధర కేవలం రూ. 1,100.

# తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి!




కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని భావిస్తున్న తరుణంలో భారతీయ భాషల విషయంలో ప్రస్తుత ఏఐ టూల్స్ డొల్లతనాన్ని 'హుమిన్ ల్యాబ్స్' అధ్యయనం బట్టబయలు చేసింది. గూగుల్, ఓపెన్ ఏఐ వంటి అంతర్జాతీయ దిగ్గజాల మోడళ్లు సైతం భారతీయ భాషలను పాఠకులకు స్పష్టంగా తెలియజేయడం(ట్రాన్స్‌క్రిప్షన్)లో విఫలమవుతున్నాయని ఈ నివేదిక తెలియజేస్తోంది.

## మూడు పదాల్లో ఒకటి తప్పు

ఫిజికల్, వాయిస్ ఏఐ డేటా మౌలిక సదుపాయాల రంగంలో సర్వీసులు అందిస్తున్న హుమిన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం, ప్రసిద్ధ ఏఐ మోడళ్లు భారతీయ భాషలను వినేటప్పుడు ప్రతి మూడు పదాల్లో ఒకదాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా భారతీయులు సహజంగా మాట్లాడే మిశ్రమ ప్రసంగం(ఇంగ్లీష్ంహిందీ లేదా మరేదైనా భాష ం ఇంగ్లీష్) విషయంలో ఈ సాధనాలు తడబడుతున్నాయి. వాక్యం మధ్యలో వచ్చే ఆంగ్ల పదాలను ఇవి పూర్తిగా వదిలేయడం లేదా తప్పుగా మార్చడం వల్ల అర్థం పూర్తిగా మారిపోతోంది. 'ప్రస్తుత ఏఐ ప్రొవైడర్లు ఇంటర్నెట్ డేటాతో శిక్షణ పొందిన సెట్లను ఉపయోగించి తమకు తామే మార్కులు వేసుకుంటున్నారు. కానీ గ్లోబల్ సౌత్ (భారత్ వంటి దేశాలు) వినియోగదారులు వాస్తవంగా ఎలా మాట్లాడుతారో ఈ గణాంకాలు ప్రతిబింబించవు. అసంబద్ధమైన వివరాలు చూసి సంస్థలు నిర్ణయాలు తీసుకోవడం ఆందోళనకరం' అని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు మనీష్ అగర్వాల్ తెలిపారు.

## బెంచ్ మార్క్ స్కోర్లు

హుమిన్ ల్యాబ్స్ రూపొందించిన 'బ్రిడ్జ్' అనే గ్లోబల్ ఎవాల్యుయేషన్ బెంచ్ మార్క్ ద్వారా పలు సంస్థల పనితీరును విశ్లేషించారు.

| ఏఐ మోడల్ / ప్రొవైడర్ | సెమాంటిక్ గ్యాప్ స్కోర్ (కచ్చితత్వం) | ప్రస్తుత పరిస్థితి |
| --- | --- | --- |
| దీప్ గ్రామ్ నోవా-30.906 | | ప్రస్తుతానికి అగ్రస్థానంలో ఉంది |
| సర్వం ఏఐ (సారస్ ఎ3) | 20.2% | గ్లోబల్ మోడళ్ల కంటే మెరుగైన 3వ స్థానం |
| ఓపెన్ ఏఐ | ు 0.4 | ఆశాజనకంగా లేదు |
| అమెజాన్ ట్రాన్స్ స్క్రైబ్ | 0.199 | అత్యంత బలహీనమైన ప్రదర్శన |

గమనిక: జెమిని 2.5 ఫ్లాష్, ఎలెవెన్ ల్యాబ్స్ వంటి టూల్స్ కూడా ఈ అధ్యయనంలో భాగంగా ఉన్నాయి.

## స్వదేశీ టూల్స్ మెరుగైనప్పటికీ.. సవాళ్లు తప్పవు

భారతీయ స్టార్టప్ 'సర్వం ఏఐ' రూపొందించిన సారస్ వీ3, గూగుల్ జెమిని, మైక్రోసాఫ్ట్ అజూర్ వంటి దిగ్గజాల కంటే మెరుగైన ఫలితాలను చూపడం విశేషం. వర్డ్ ఎర్రర్ రేట్ (డబ్ల్యూఈఆర్) పరంగా ఇది 20.2 శాతంతో మూడో స్థానంలో నిలిచింది. అయితే, మిశ్రమ ప్రసంగం విషయానికి వస్తే ఇది కూడా 0.588 స్కోరులో నిలిచింది.

## వర్డ్ ఎర్రర్ రేట్ కొలమానం సరిపోదు

పరిశ్రమలో సాధారణంగా వాడే వర్డ్ ఎర్రర్ రేట్ భారతీయ భాషల వైఫల్యాలను పట్టుకోవడంలో విఫలమవుతోందని హుమిన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు ఇశాంక్ గుప్తా అభిప్రాయపడ్డారు. 'ఇంగ్లీష్ ఫోనాలజీ(భాషలో అర్థాన్ని ఎలా మారుతుంది అనే అంశాలను అధ్యయనం చేసే శాస్త్రాన్నే ఫోనాలజీ అంటారు) కోసం రూపొందించిన స్కోరింగ్ సిస్టమ్‌తో ఇండిక్ భాషలను మదింపు చేయడం సరికాదు. హిందీలో రాణించిన మోడల్ తెలుగులోనో, తమిళంలోనో రాణించాలని లేదు' అని ఆయన పేర్కొన్నారు.

# భారత్ 'మిషన్ దృష్టి' సక్సెస్: ప్రశంసలు కురిపించిన మస్క్!

బెంగళూరుకు చెందిన స్టార్టప్ గెలాక్సీఐ రూపొందించిన 'మిషన్ దృష్టి' ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఈ విజయంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా అభినందనలు తెలిపారు. కాలిఫోర్నియా నుంచి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా మిషన్ దృష్టి ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే మొదటి 'ఆప్టోసార్' శాటిలైట్‌గా గుర్తింపు పొందింది. ఇది ఎలక్ట్రో ఆప్టికల్ , సింథటిక్ అపర్చర్ రాడార్ సాంకేతికతల కలయికతో రూపొందింది. ఈూ సిస్టమ్ ద్వారా.. స్పష్టమైన, వాతావరణంలోని హై క్వాలిటీ ఫోటోలను పొందవచ్చు. ూూ= సాంకేతికత ద్వారా వర్షం, మబ్బులు, రాత్రి వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా సమాచారాన్ని సేకరించవచ్చు. ఈ రెండు టెక్నాలజీలు కలిసి ఉండటం వల్ల.. భూమి పరిశీలనలో ఉన్న పరిమితులను అధిగమించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వ్యవసాయం, రక్షణ, విపత్తు నిర్వహణ, సముద్ర పర్యవేక్షణ, మౌలిక వసతుల ప్రణాళిక వంటి అనేక రంగాలకు ఉపయోగకరమైన డేటా లభిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. ఈ ప్రాజెక్ట్‌ను భారత యువత ప్రతిభకు నిదర్శనంగా పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి సాంకేతికత ఎంత ముఖ్యమో ఈ ప్రాజెక్ట్ స్పష్టంగా చూపిస్తుందని అన్నారు. భారత అంతరిక్ష సంస్థలతో పాటు ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావడం దేశానికి మరింత బలం చేకూరుస్తోంది. భవిష్యత్తులో.. గెలాక్స్ఐ సంస్థ ఈ వ్యవస్థను మరింత విస్తరించి 2030 నాటికి 10 ఉపగ్రహాల సమూహాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా భారతదేశం స్వంతంగా బలమైన భూ పరిశీలన వ్యవస్థను నిర్మించుకోవాలని భావిస్తోంది.

# 100 డాలర్లు దాటేసిన బ్యారెల్ ధర

- మన చమురు కంపెనీలకు రోజుకు రూ.1,000 కోట్ల నష్టం
- ఎంతోకాలం దీన్ని భరించలేవంటూ ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- పెట్రోల్, డీజిల్ జాగ్రత్తగా వాడాలని ఇప్పటికే ప్రధాని సూచన
- ఇప్పటిదాకా భారాన్ని జనంపై మోపకుండా వచ్చిన కేంద్రం
- ధరలు పెరిగితే వాహనదారులకే కాదు.. అందరికీ ఇబ్బందే
- కూరగాయల నుంచి నిత్యావసరాల వరకూ అన్నీ పెరిగే అవకాశం
- కంపెనీల లాభాలు తగ్గుతాయి కనుక షేర్ మార్కెట్‌కూ కష్టాలే
- ద్రవ్యోల్బణం పెరిగి.. ఈఎంఐలు కూడా ఖరీదయ్యే అవకాశం
- సామాన్యులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలంటున్న నిపుణులు




(రమణమూర్తి మంథా): ఇరాన్ యుద్ధం తాత్కాలికంగా ఆగినా.. హోర్ముజ్ జలసంధిలో మొదలైన చమురు సరఫరా సంక్షోభం ఇంకా మండుతూనే ఉంది. ఫలితం... అంతర్జాతీయంగా ముడి చమురు ధర బీభత్సంగా పెరుగుతోంది. బ్యారెల్ ధర 100 డాలర్లు దాటేసింది. ఈ ప్రభావం పెట్రోలు బంకులతో ఆగిపోదు. ప్రతి ఇంట్లోకీ చొరబడుతుంది. వాహనాలు లేనివారిక్కూడా కష్టాలు తప్పవు. ఎందుకంటే మనకు అవసరమైన ముడి చమురులో 85--90 శాతం దిగుమతుల ద్వారా వస్తున్నదే. ధర పెరగటం వల్ల దిగుమతుల బిల్లు పెరిగి.. మన డాలర్ల నిల్వలు తరిగిపోతున్నాయి. దీంతో డాలర్ విలువ మరింత పెరుగుతూ రూపాయి పతనమవుతోంది. ఇదో వలయం. దీనిలో చిక్కి విలవిల్లాడుతున్న దేశాన్ని కాస్త గాడిన పెట్టడానికి బంగారం కొన్నాళ్లు కొనవద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వర్క్‌ఫ్రమ్ హోమ్ చేయాలని ప్రధాని మోదీ సూచించారు. తనవంతుగా బంగారం కొనుగోళ్లను తగ్గించడానికి దిగుమతి సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచేశారు. పెట్రో ధరలూ పెరగవచ్చన్న సంకేతాలున్నాయి. ఈ నేపథ్యంలోనే.. ముడిచమురు సామాన్యుల జీవితంలో ఎలాంటి మార్పులు తేబోతున్నదో వివరించేదే ఈ ప్రత్యేక కథనం..

## అన్నింటిపై ప్రభావం..

సామాన్యుడికి మొదట కనిపించేది పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటమే!. నిజానికి సంక్షోభం మొదలయ్యాక ఇప్పటిదాకా కేంద్ర ప్రభుత్వం, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ భారాన్ని తామే మోస్తున్నాయి తప్ప జనంపై మోపలేదు. చమురు కంపెనీలు రోజుకు సుమారు రూ.1,000 కోట్ల నష్టాన్ని భరిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరీ చెప్పకనే చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పారు. అదే జరిగితే..

## అన్నిరకాల ప్రయాణ ఖర్చులు పెరుగుతాయి..

బైక్‌పై, కార్లపై ఆఫీసుకెళ్లేవారికి నెల ఖర్చు పెరుగుతుంది
ఆటో, క్యాబ్ చార్జీలు పెరుగుతాయి
బస్సు చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది
కూరగాయలు, నిత్యావసరాలు కూడా...

డీజిల్ ధర పెరిగితే రైతు ఖర్చు పెరుగుతుంది. ఎందుకంటే.. ట్రాక్టర్లు డీజిల్‌పైనే నడుస్తాయి. బోర్లు, నీటి పంపులు ఇంధనంపై ఆధారపడతాయి. ఎరువుల తయారీ ఖర్చు పెరుగుతుంది. రవాణా ఖర్చు భారీగా పెరుగుతుంది. దీంతో కూరగాయలు, ఇతర నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతాయి. పాల ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే కొన్ని కంపెనీలు ప్రకటించాయి. రవాణా ఖర్చు పెరగటమనేది ప్రతి వస్తువు ధరనూ ప్రభావితం చేస్తుంది.

## ఎల్పీజీ, హోటల్ బిల్లులు కూడా పెరుగుతాయి

దేశానికి అవసరమైన ఎల్పీజీలో అత్యధిక భాగం దిగుమతుల ద్వారా వస్తున్నదే. సరఫరా ఇబ్బందుల వల్ల అంతర్జాతీయ గ్యాస్ ధరలు పెరిగాయి. దీంతో ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ ధరలను కేంద్రం ఏకంగా 30 శాతానికి పైగా పెంచేసింది. ఇళ్లలో వాడే సాధారణ సిలిండర్లు ఇప్పటికీ ఏజెన్సీల నుంచి సకాలంలో సరఫరా కావటం లేదు. ఈ గ్యాస్ ఇబ్బందులతో.. ఇప్పటికే చాలా టిఫిన్ సెంటర్లతో సహా రెస్టారెంట్లు, హోటళ్లు ధరలను పెంచేశాయి. ఇళ్లలో వండి సరఫరా చేసే హోమ్ కిచెన్‌లు కూడా మెనూను తగ్గించేయడంతో పాటు ధరలను స్వల్పంగా పెంచి ఈ ఇబ్బందిని తట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.

## విమాన టికెట్ల ధరలూ నింగిలోకి..



విమానాల్లో వాడే జెట్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) కూడా క్రూడ్ ఆయిల్ నుంచే వస్తుంది. కాబట్టి విమాన కంపెనీలు తమపై పడ్డ భారాన్ని అంతిమంగా ప్రయాణికుడిపైనే వేస్తాయి. ఫలితంగా ట్రావెల్ ప్యాకేజీలు ఖరీదవుతాయి. టూరిజం రంగంపై ప్రభావం పడుతుంది. ఈ ప్రభావం వల్ల హోటల్ పరిశ్రమ కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలుంటాయి. కొన్ని ఎయిర్‌లైన్స్ ఇప్పటికే తాము విమానాలు నడిపే రూట్లను తగ్గించేశాయి. ధరలనూ పెంచవచ్చన్న సంకేతాలిస్తున్నాయి.

## రూపాయి విలువ పడిపోతుంది

కేంద్ర ప్రభుత్వం చమురును డాలర్లలో కొంటుంది. క్రూడ్ ధర పెరిగితే ఎక్కువ డాలర్లు అవసరం అవుతాయి. అప్పుడు ఉన్న డాలర్లను (ఫారెక్స్ నిల్వలు) వెచ్చించటంతో పాటు కొత్త డాలర్లు కొనాల్సి ఉంటుంది. డాలర్‌ను కొంటూ ఉంటే దాని విలువ పెరిగిపోతూ.. మనం వెచ్చించే రూపాయి విలువ పడిపోతూ ఉంటుంది. ఇప్పుడు రూపాయి కనిష్ట స్థాయిలకు చేరటానికి ఇదే కారణం.

## ఈఎంఐలు పెరగొచ్చు!

ముడిచమురు వల్ల అన్ని ధరలూ పెరిగితే... ద్రవ్యోల్బణం పెరిగినట్లే. ద్రవ్యోల్బణం పెరుగుతున్నప్పుడు దాన్ని నియంత్రించడానికి రిజర్వు బ్యాంకు వడ్డీ రేట్లను తగ్గించకుండా జాగ్రత్తపడుతుంది. ఒకవేళ వడ్డీ రేట్లు పెంచితే తదనుగుణంగా హోమ్ లోన్ ఈఎంఐలు పెరిగే అవకాశం ఉంటుంది. పైపెచ్చు వ్యాపార రుణాలు ఖరీదవుతాయి. వినియోగం మందగిస్తుంది. ఇది మళ్లీ ఆర్థిక మందగమనానికి దారితీస్తుంది.

## స్టాక్ మార్కెట్ షేక్

చమురు ధరల కారణంగా సామాన్యులకు మాదిరిగానే కంపెనీలకూ ఖర్చులు పెరుగుతాయి. దీంతో లాభాలు తగ్గుతాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇక్కడ సరిగ్గా లాభాలుండవేమోనన్న భయాలతో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకుంటారు. దీంతో షేర్లు పతనమవుతాయి. ఈ ఏడాది ఇప్పటికే విదేశీ ఇన్వెస్టర్లు రికార్డు స్థాయిలో పెట్టుబడుల్ని వెనక్కి తీసుకోవటం తెలిసిందే.

నోట్: పర్యాటక ప్రదేశాలు ఎక్కువగా ఉండటం, వాహనాల రద్దీ వంటి కారణాల వల్ల ఆయా రాష్ట్రాల్లో పెట్రోలు లేదా డీజిల్ వినియోగం ఎక్కువగా ఉంది. బిహార్ దేశంలోనే అత్యంత తక్కువగా పెట్రోలు (3 లీటర్లు), డీజిల్(6 లీటర్లు) వినియోగిస్తోంది.

## కంపెనీలకు తిప్పలు

చమురు ధరలు పెరిగితే ఎక్కువగా పెయింట్స్, సిమెంట్, కెమికల్స్, ఎయిర్‌లైన్స్, లాజిస్టిక్స్ రంగాలు దెబ్బతింటాయి. అయితే ఆయిల్ ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీలు, కొన్ని ఎగుమతి సంస్థలు లాభపడే అవకాశం ఉంది. కాకపోతే ఇలా లాభపడే సంస్థలతో పోలిస్తే ఇబ్బందిపడే సంస్థలే ఎక్కువ.

## ప్రభుత్వానికి ఇబ్బందులు..

చమురు ధరలు పెరిగితే ప్రభుత్వానికి ఆప్షన్లు చాలా తక్కువ ఉంటాయి. అయితే ధరలు పెంచాలి..లేదంటే పన్నులు తగ్గించాలి. ఈ రెండూ కాదంటే చమురు కంపెనీల నష్టాల్ని తానే భరించాలి. ఈ మూడింట్లో ఏది చేసినా కష్టమే. ధరలు పెంచితే ప్రజల్లో వ్యతిరేకత పెరగవచ్చు. పన్నులు తగ్గించినా, కంపెనీల నష్టాలను తాను భరించినా తన ఆర్థిక పరిస్థితి దెబ్బతినవచ్చు.

## ఉపశమనం కలిగిస్తున్న అంశాలివే...

ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి ద్వారా సరఫరా ఆగిపోయింది. దీంతో భారత్ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. ఇది కొంత ఉపశమనం ఇస్తోంది.

మన దేశం ప్రపంచంలోని అతిపెద్ద రిఫైనింగ్ దేశాల్లో ఒకటి. అందుకే సరఫరా నిర్వహణలో కొంత వెసులుబాటు ఉంది.

ప్రస్తుతానికి మన దేశానికున్న ఫారెక్స్ నిల్వలు రక్షణ కవచంలా పనిచేస్తున్నాయి.

## సామాన్యులు చేయాల్సిందేంటి?

అవసరం లేని ప్రయాణాలు తగ్గించుకోవాలి
కుటుంబ బడ్జెట్‌ను ముందే ప్లాన్ చేసుకోవాలి
ఈఎంఐల విషయంలో జాగ్రత్తగా ఉండాలి
సిప్‌లు, బంగారం, డిఫెన్సివ్ పెట్టుబడులపై దృష్టి పెట్టాలి
పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని ఖర్చులు నియంత్రించుకోవాలి

# టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**
**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**
**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**




న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది.

## గతంలో నిమిషాల కొద్దీ వెయిటింగ్

నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

## కొత్త నిబంధనలు ఇలా

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి. వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. కస్టమర్ కేర్‌కు మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం లేకుండా.. ఆన్--లైన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఫిర్యాదు ఏ దశలో ఉంది, ఎవరు పర్యవేక్షిస్తున్నారు, ఎప్పటిలోపు పరిష్కారం అవుతుంది అనేది లైవ్ స్టేటస్ ద్వారా చూసుకోవచ్చు.

## పరిష్కార ప్రక్రియ మరింత పటిష్టం

ముసాయిదా నిబంధనల ప్రకారం పరిష్కార ప్రక్రియను మరింత పటిష్టం చేశారు. మొదటి దశలో.. వినియోగదారుడు చేసిన ఫిర్యాదును నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి. ఒకవేళ ఇక్కడ పరిష్కారం లభించకపోయినా లేదా కంపెనీ ఇచ్?చన సమాధానం నచ్చకపోయినా వెంటనే తదుపరి దశకు వెళ్లవచ్చు. ఇక రెండవ దశలో.. అప్పీలేట్ అథారిటీ వద్ద అప్పీల్ చేసుకునే విధానాన్ని ఇప్పుడు మరింత సులభతరం చేశారు. వినియోగదారులకు స్పష్టతనిచ్చేలా, ఎటువంటి గందరగోళం లేకుండా అప్పీల్ ఫారమ్‌లను డిజిటల్‌గా అందుబాటులో ఉంచుతారు.

## ఆటోమేటెడ్ అలర్ట్స్ -- రిమైండర్స్

ఫిర్యాదు నమోదు కాగానే వినియోగదారుడికి ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా నిర్ధారణ సందేశం రావడంతో పాటు, పరిష్కార గడువు ముగిసేలోపు కంపెనీ ప్రతినిధులు వినియోగదారుడిని సంప్రదించేలా ఆటోమేటెడ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ట్రాయ్ సూచించింది. జవాబుదారీతనంలో భాగంగా.. ఫిర్యాదుల పరిష్కారంలో విఫలమైనా లేదా నిబంధనలు ఉల్లంఘించినా టెలికాం ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకునేలా ట్రాయ్ ఈ సవరణలో నిబంధనలను పొందుపరిచింది. కంపెనీలు తమ వద్ద నమోదైన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసులు, పెండింగ్‌లో ఉన్న వాటిపై త్రైమాసిక నివేదికలను బహిరంగపరచాల్సి ఉంటుంది.

## జుట్టు కోసం కొబ్బరినూనెను వాడాలా.. లేక కొబ్బరిపాలనా..?



జుట్టు పొడవుగా, ఒత్తుగా ఉండేలా ఎన్నో రకాల ఉత్పత్తులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మీరు మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఈ ఫ్యాన్సీ ఉత్పత్తులను ఉపయోగిస్తుంటే, మీరు తప్పనిసరిగా అందులో మార్పులు చేయవలసి ఉంటుంది. జుట్టు అందాన్ని పెంపొందించుకోవడానికి ఒకవైపు మార్కెట్‌లో లభించే కెమికల్ ప్రొడక్ట్స్‌ను వాడుతూనే, మరోవైపు కొందరు ఇంటి నివారణల సాయం కూడా తీసుకుంటారు. జుట్టు సంరక్షణ పేరు వినగానే చాలా మందికి కొబ్బరినూనె గుర్తుకు వస్తుంది. దేశంలోని చాలా మంది ప్రజలు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడానికి ఇష్టపడతారు. ఇది మీ జుట్టును మూలాల నుండి కండిషన్ చేస్తుంది మరియు పోషణను కూడా అందిస్తుంది. అయితే మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను కూడా అప్లై చేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జుట్టు కోసం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలు.. రెండింటిలో ఏది వాడాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. ఈ రోజుల్లో, చాలా మంది జుట్టుకు నూనె రాయడానికి ఇష్టపడడం లేదు. అటువంటి పరిస్థితిలో మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను అప్లై చేయవచ్చు. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు అంతర్గత పోషణను అందిస్తాయి. అయితే, పొడవాటి జుట్టు కోసం మనం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలను అప్లై చేయాలా అనే ప్రశ్న తరచుగా చాలా మంది మనస్సులో ఉంటుంది. ఆరోగ్యకరమైన జుట్టు కోసం మీరు ఈ రెండింటిలో దేనిని అప్లై చేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె మీ జుట్టును లోపలి నుండి కండిషన్ చేయడానికి సహాయపడుతుంది. పొడి, దెబ్బతిన్న మరియు నిస్తేజమైన జుట్టు కోసం కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్, విటమిన్లు ఇ మరియు కె మరియు ఐరన్ పుష్కలంగా ఉంటాయి, దీని కారణంగా తలకు మరియు జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉంటాయి, దీని కారణంగా ఇది చుండ్రు మరియు ఇతర స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రుతుపవనాల సమయంలో స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారించడానికి మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు వేడి స్టైలింగ్ సాధనాలను ఉపయోగించే ముందు కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇది మీ జుట్టు పొడవకుండా కాపాడుతుంది. కొబ్బరి పాలు దాని మాయిశ్చరైజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, ఇవి మీ తల చర్మం మరియు జుట్టును హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతాయి. మీ జుట్టు చాలా పొడిగా లేదా నిర్జీవంగా ఉంటే, మీరు కొబ్బరి పాలతో హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేసుకోవచ్చు. కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అదనంగా, ఇందులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం మరియు సెలీనియం కూడా ఉంటాయి, ఇది మీ జుట్టును ఆరోగ్యంగా మరియు మృదువుగా చేస్తుంది. కొబ్బరి పాలలో పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది, దీని కారణంగా జుట్టు నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, జుట్టు రాలడాన్ని నివారించడం ద్వారా జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడుతుంది.

## ఈ హెర్బల్ డ్రింక్స్ తీసుకోండి

### కొలెస్ట్రాల్ మరియు గుండె సమస్యలకు చెక్ పెట్టండి.!



మనం ఉన్న ఈ ఆధునిక కాలంలో జీవన శైలి మరియు చెడు ఆహార అలవాట్ల వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం.అందులో చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. గుండె సమస్యలు వచ్చేందుకు చాలా కారణాలు కూడా ఉన్నాయి. అయితే గుండె రక్తనాళాల్లో ఫలం అనేది పేరుకుపోయి దానికి అడ్డుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ మరియు కాల్షియం ఇతర రక్త భాగాలలో కూడా తయారు అవుతుంది. అలాగే రక్తనాళాల్లో మందపాటి పోర అనేది ఏర్పడడం వలన కూడా రక్తప్రసరణ జరగదు. దీనిని నియంత్రించేందుకు ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తీసుకోవడం చాలా అవసరం. ఇది కొలెస్ట్రాల్ ను బయటికి పంపేందుకు,హృదయ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు మనం చూద్దాం.. నిమ్మరసం ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఈ నిమ్మ రసాన్ని గనక తీసుకున్నట్లయితే గుండె ఆరోగ్యంగా మారుతుంది. అలాగే ఇది గుండె రక్తనాళాలను సహజంగానే బాగుచేస్తుంది. నిమ్మకాయ లో ఉండే సిట్రస్ యాసిడ్ ఫలకాన్ని తొలగించి రక్తప్రసరణకు ఎంతో మెలు చేస్తుంది. దీని వలన జీవ క్రియ కూడా ఎంతో మెరుగ్గా ఉంటుంది. అలాగే గుండె ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుంది.. పసుపు, మిరియాల పాలు : దీనిలో యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఈ పాలను తీసుకున్నట్లయితే రక్తనాళాల్లో ఫలకం అనేది తయారవ్వకుండా చూస్తుంది. అంతేకాక గుండె సమస్యల ప్రమాదాలను కూడా నియంత్రిస్తుంది. అయితే ఒక గ్లాసు వేడి పాలల్లో కొద్దిగా పసుపు మరియు చిటికెడు మిరియాల పొడిని వేసుకొని తాగితే చాలా మంచిది ఉసిరి రసం : ఉసిరి రసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిని కూడా కాళీ కడుపుతో తీసుకున్నట్లయితే గుండె కండరాలు ఎంత మెరుగ్గా తయారవుతాయి. అలాగే కొలెస్ట్రాల్ మరియు వాపు ను కూడా నియంత్రిస్తుంది మెంతుల నీరు : మెంతులను గనక నానబెట్టుకొని ఆ నీటిని కనుక తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తుంది. మెంతులను రాత్రి టైం లో నీటిలో నానబెట్టుకొని ఉదయం లేవగానే తీసుకుంటే మంచిది. దీని వలన రక్తనాళాల్లో పోర అనేది తగ్గుతుంది.అలాగే గుండె పనితీరు కూడా ఎంతో మెరుగుపడుతుంది వెల్లుల్లి టీ : వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మంచిది. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతగానో రక్షిస్తుంది. దీనిని టీ రూపంలో తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ కూడా తగ్గి రక్తనాళాల మందాన్ని కూడా నియంత్రిస్తుంది. మీరు ప్రతిరోజు గనుక గార్లిక్ టీ ని తీసుకున్నట్లయితే రక్తనాళాల్లోని అడ్డంకులు కూడా సహజంగా తొలగిపోతాయి గ్రీన్ టీ : గ్రీన్ టీ ని తీసుకోవటం వలన బరువు కూడా తొందరగా తగ్గుతారు. అలాగే గుండె రక్తనాళాలను శుద్ధి చేయటానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తీసుకున్నట్లయితే గుండె రక్తనాళాలు ఎంతో శుభ్రంగా ఉంటాయి. అలాగే గుండె సమస్యలు కూడా దూరం అవుతాయి. అల్లం దాల్చిన చెక్క టీ : గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో ఈ రెండు కూడా ముందు వరుసలో ఉంటాయి. అలాగే అల్లం రక్తనాళాల వాపును కూడా నియంత్రిస్తుంది. అయితే దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాక రక్త ప్రసరణ కూడా ఎంతో మెరుగుపడేలా చేస్తుంది. ఈ రెండిటిని కలిపి టీలా చేసుకొని తాగినట్లయితే మీ బాడీలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.అలాగే గుండె రక్తనాళాలు సక్రమంగా పని చేయటంలో కూడా సహాయం చేస్తుంది

## ఈ ఐటమ్స్ తో కలిపి టీ తాగుతున్నారా.. అయితే జర జాగ్రత్త



చాలా మంది ఉదయం టీతో ప్రారంభిస్తారు. కొంతమందికి ఇది చాలా ఇష్టం, వారు రోజుకు చాలా కప్పుల టీ తాగుతారు. కొందరికి టీతో పాటు ఏదైనా తినే అలవాటు ఉంటుంది. వీటిలో రోటీ, బిస్కెట్లు లేదా పకోడాలను ఇష్టపడతారు. టీతో కొన్ని పదార్థాలు తినడం ప్రమాదకరం, అయితే టీతో పాటు తీసుకుంటే చాలా తీవ్రమైనది కావచ్చు. ఈ విషయం ఏంటో తెలుసుకుందాం చాలా మంది టీ, స్నాక్స్ కలిసి తినడానికి ఇష్టపడతారు. ఇంట్లో అతిథులకు టీతోపాటు పకోడాలు కూడా ఇస్తారు, అయితే ఈ కాంబినేషన్ అనేక సమస్యలను పెంచుతుందని చాలా తక్కువ మందికి తెలుసు. నిజానికి, టీతో పాటు ఉప్పు లేదా గింజలు తినడం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఏదైనా ఉప్పగా ఉండే పదార్థం టీతో ప్రతిస్పందిస్తుంది, దీని వలన కడుపు నొప్పి వస్తుంది. టీలో టానిన్లు ఉంటాయి, ఇవి ఉప్పులో ఉండే ఇనుము మరియు ఇతర పోషకాలను నాశనం చేస్తాయి. టీతో పకోడీలు తింటే జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. ఇది అనేక ఇతర కడుపు సంబంధిత సమస్యలను కలిగిస్తుంది, కాబట్టి టీతో ఉప్పు లేదా శనగ పిండి పదార్థాలను ఎప్పుడూ తినకూడదు. పుల్లటి చీజ్ లేదా నిమ్మకాయతో చేసిన ఏదైనా టీతో తినకూడదు. నిజానికి, నిమ్మలో ఉండే ఆమ్ల మూలకాలను కలపడం ద్వారా టీ కడుపులో ఆమ్లాన్ని సృష్టించగలదు. దీని కారణంగా గుండె మంట సంభవించవచ్చు.

# ఏ వయసులో ఏ ఆహారం

ఆహారానికి వయసు ఉండదు కానీ, ఏ వయసుకు తగ్గ ఆహారం ఆ వయసులో తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఎదిగే వయసు పిల్లలు తీసుకోవలసిన ఆహారంలో ఉండవలసినవి వృదులు తీసుకోవలసిన ఆహారం ఒకటి కాదు. అదేవిధంగా టీనేజీ అమ్మాయిలు, యాభైలలో ఉండే స్త్రీలు వేర్వేరు ఆహారాలు తీసుకోవాలి. ఇంతకీ ఏ వయసు వారు ఏ ఆహారం తీసుకుంటే మంచిదో చూద్దామా? ఇప్పుడు పిల్లలు తినే ఆహారంలోప్రోటీన్లు తక్కువబీ పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువ ఉంటున్నాయి. ఇలాంటి ఆహారం తినటం వల్ల వయసుకు తగిన పెరుగుదల ఉండదు. అధిక బరువు, హార్మోన్లలో మార్పుల లాంటి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి ఈ వయసు నుంచే సమతులాహారం ఇస్తూ ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోగలిగితే భవిష్యత్తులో హైపర్‌టెన్షన్, మధుమేహం, రక్తపోటు మొదలైన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి కాబట్టి గుడ్లు, ఆకుకూరలు, తాజాపళ్లు, కూరగాయలు˘బాదం, వాల్‌నట్స్, వేరుసెనగ˘గోధుమలు, పెసలు, పాలు, వెన్న, పెరుగు మాంసం, చేపలు, జున్ను రాజ్మా, సెనగలు, బొబ్బర్లు, సాయంత్రం అల్పాహారంగా బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొక్కజొన్నలాంటివి ఇవ్వాలి.





### 15 నుంచి 25 ఏళ్ల వయసు

తక్కువ నూనె, తీపి, మసాలాలతో రుచికరమైన స్నాక్స్ వండే విధానాలను నేర్చుకుని పిల్లల మనసు గెలవగలిగితే బజార్లో దొరికే ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలు ఆకర్షితులవకుండా ఉంటారు˘అలాగే మాంసాహారం వండేటప్పుడు ఎక్కువ నూనెలో వేయించకుండా ఆవిరి మీద ఉడికించి ఇవ్వాలి మాంసాహారంతోపాటు కూరగాయలు కూడా ఇవ్వాలి ఆహారంలో తగినంత పీచు పదార్థం ఉండేలా చూసుకుంటే పోటీన్ ఫుడ్ వల్ల మలబద్ధకం తలెత్తకుండా ఉంటుంది ఉదయం అల్పాహారంలో బ్రెడ్, శాండ్‌విచ్‌లకు బదులుగా గోధుమ రవ్వతో చేసిన పెసలతో చేసిన పోంగల్, పెసరట్టు, రాగి, క్యారట్ ఇడ్లీ లాంటివి ఇవ్వాలి కేకల తయారీలో డ్రై ఫ్రూట్స్, పళ్ల ముక్కలు ఎక్కువగా వాడాలి బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొలకలు అందుబాటులో ఉంచాలి ఫ్రిజ్ ట్రేలలో చాక్లెట్లు, బిస్కెట్లకు బదులుగా పళ్లు, సలాడ్లు, పాలు, గుడ్లు ఉంచాలి. ఎక్కువగా ఆటలాడుతూ ఉంటారు కాబట్టి రోజుకి కనీసం గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం కలిపి కనీసం అర లీటరు పాలు తాగేలా చూసుకోవాలి ఉడికించిన సెనగలు, బొబ్బర్లు ఎక్కువ సమయంపాటు శక్తినిస్తాయి. కాబట్టి బాస్కెట్‌బాల్, క్రికెట్‌లాంటి ఆటల్లో పాల్గొనే పిల్లలకు వీటిని శ్నాక్స్‌గా ఇస్తూ ఉండాలి. టీనేజ్‌లో... కొంతమంది టీనేజర్లు...మరీ ముఖ్యంగా అమ్మాయిలు బరువు పెరిగిపోతామనే బెంగతో తగినంత ఆహారం తీసుకోకుండా పోషక లో?లకు గురవుతూ ఉంటారు. ఇలాంటి టీనేజర్లను కనిపెట్టి తల్లులు పౌష్టికాహారం వల్ల భవిష్యత్తులో ఒరిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించాలి చిన్న వయసు నుంచే శరీరానికి పోషకాలు అందిస్తూ గర్భం దాల్చే సమయానికి శరీరాన్ని ఎలా సన్నద్ధం చేయాలో, అలా చేయకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో వివరించాలి ఉదయం అల్పాహారం స్కిప్ చేయకుండా చూసుకోవాలి తగినంత క్యాల్షియం, పోటీన్ తీసుకుంటూ వ్యాయామం చేస్తే ఎత్తు పెరగటంతో?షటు, చక్కటి శరీర సౌష్టవం కూడా సొంతమవుతుంది.

### 45 ఏళ్ల నుంచి వృద్ధాప్యం వరకూ...

ఈ వయసు స్త్రీలలో హార్మోన్ల స్రావాలు తగ్గిపోతాయి కాబట్టి శరీరం కాల్షియంను శోషించుకునే శక్తి కోల్పోతుంది. ఫలితంగా ఎముకలు, కీళ్ల నొప్పులు మొదలవుతాయి. పురుషుల్లో కండరాలు పటుత్వం కోల్పోతాయి కాబట్టి క్యాల్షియంను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవటం అవసరం. దీంతోపాటు మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాల సప్లిమెంట్లను వైద్యుల సూచనమేరకు వాడాలి˘ఈ వయస్కుల్లో కంటి చూపు, జ్ఞాపకశక్తి తగ్గిపోతూ ఉంటుంది. బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే కాలిఫ్లవర్, క్యారెట్, చిలకడ దుంపలు, గుమ్మడికాయ మొదలైనవి తీసుకోవాలి˘వాల్‌నట్స్, బాదం కూడా ఎక్కువగా తినాలి.

## వెళ్లొద్దామా భూటాన్.. తక్కువ ధరలోనే ఐఆర్‌సీటీసీ ప్యాకేజీ..

సమ్మర్లో టూర్ వెళ్దామని వెళ్లలేకపోయారా? దగ్గరలోని ఏదైనా టూరిస్ట్ స్పాట్ కి.. అవకాశం ఉంటే వేరే దేశానికి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. మన పొరుగు దేశమైన భూటాన్ ను సందర్శించడానికి భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్‌సీటీసీ కొత్త ప్యాకేజ్ ను తీసుకొచ్చింది. సాధారణంగా జూన్ లో స్కూళ్లు, కళాశాలలు రీ ఓపెన్ అవడం.. జూలైలో వర్షాలు బాగా కురుస్తాయి కాబట్టి ఎక్కడైనా టూర్ వెళ్లాలన్నా కాస్త ఇబ్బంది. అందుకే ఆగస్టులో అయితే కాస్త తీరిక దొరకుతుంది. సరిగ్గా ఆ నెలలోనే ఐఆర్‌సీటీసీ భూటాన్ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. తక్కువ బడ్జెట్లో విదేశాలకు వెళ్లాలను ప్లాన్ చేసుకునే వారికి ఇది సరైన డెస్టినేషన్. స్నేహితులతో వెళ్లాలన్నా, కుటుంబాలతో, పిల్లలను తీసుకొని వెళ్లాలన్నా.. హనీమూన్ ట్రిప్ వేయాలన్నా ఇదే సరైన వేదిక. ఇక్కడ మీకు చూడటానికి చాలా ప్రదేశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ భూటాన్ టూర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడూ చూద్దాం..



### ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్..

మీరు ఆగస్టు నెలలో భూటాన్‌కు ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే, మీరు ఐఆర్‌సీటీసీ ప్యాకేజీని తీసుకోవచ్చు. వాస్తవానికి, ఆగస్టు నెలలో, ఐఆర్‌సీటీసీ 7 రాత్రులు, 8 పగళ్లు ప్రత్యేక ప్యాకేజీతో వచ్చింది. దీనిలో మీరు భూటాన్‌లోని 3 అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. ఐఆర్‌సీటీసీ ఈ ప్యాకేజీకి ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్ అని పేరు పెట్టింది. భూటాన్ విత్ కామాఖ్య టెంపుల్ ఎక్స్ చెన్నై ప్యాకేజీ పేరుతో ఈ టూర్ ఆగస్టు 15న చెన్నైలో ప్రారంభమవుతుంది.

### ఈ ప్యాకేజీలో ఇవి ఉంటాయి..

ఈ ప్యాకేజీలో మీరు పారో, పునాఖాతో పాటు భూటాన్ రాజధాని థింపూని సందర్శిస్తారు. ట్రావెలింగ్ మోడ్ విషయానికి వస్తే మీరు విమానంలో భూటాన్ చేరుకుంటారు. మీరు ఇండిగో ఎయిర్‌లైన్స్, డ్రక్ ఎయిర్ విమానాల ద్వారా చెన్నై నుంచి గౌహతి మీదుగా పారోకి ప్రయాణిస్తారు. విమాన టికెట్ ఎకానమీ క్లాస్‌గా ఉంటుంది. ఈ ప్యాకేజీలో మీరు త్రీ స్టార్ హోటల్‌లో బస చేసే అవకాశం ఉంటుంది. ఇందులో మీరు పారోలో 3 రాత్రులు, థింపులో 2 రాత్రులు, పునాఖా, గౌహతిలో ఒక్కొక్క రాత్రి గడుపుతారు. మూడు భోజనాలు ఈ ప్యాకేజీలో ఉంటాయి. ఇందులో 7 బ్రేక్‌ఫాస్ట్లు, 7 లంచ్‌లు, 7 డిన్నర్లు ఉంటాయి.

### ఏం చూస్తామంటే..

ఈ ప్యాకేజీలో, మీరు సైట్‌ను వీక్షించడానికి రోలర్ కోస్టర్/కోస్టర్‌పై వెళ్తారు. సైట్ సీన్‌లో ప్రవేశ టికెట్ కూడా ఉంటుంది. ప్యాకేజీలో మీరు థింపు, పారో, పునాఖాలోని అనేక ప్రదేశాలను చూడగలుగుతారు. అలాగే, తిరిగి వచ్చినప్పుడు గౌహతిలోని కామాఖ్య ఆలయాన్ని కూడా సందర్శిస్తారు. ఈ ప్యాకేజీలో ఇంగ్లీష్ మాట్లాడే టూర్ గైడ్ కూడా ఉంటుంది. ఇది కాకుండా, టూర్ మేనేజర్ సర్వీస్, భూటాన్ కోసం అనుమతి, భూటాన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఫీజు, టీసీఎస్, జీఎస్టీ వంటివి ప్యాకేజీలోనే కవర్ అవుతాయి.

### ప్యాకేజీ ధర..

షేరింగ్ ప్రాతిపదికన ముగ్గురు వ్యక్తులు ఈ ప్యాకేజీని బుక్ చేసుకుంటే, ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.87,800. అదేవిధంగా ఇద్దరు వ్యక్తుల ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.92,000. ఎవరైనా ఈ ప్యాకేజీని ఒకే వ్యక్తికి మాత్రమే బుక్ చేస్తే, అతను రూ. 1,06,500 చెల్లించాలి. పిల్లలకు ఈ ప్యాకేజీ ధర రూ.74,500 నుంచి రూ.68,900. మీరు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో మీరు ఐఆర్‌సీటీసీ కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది.

## చల్లని బీర్ తాగితే .. చక్కని ఆరోగ్యం..అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసా..

మనలో చాలా మంది బీరు తాగడం గురించి భిన్నాభిప్రాయాలను కలిగి ఉంటారు.కొందరు బీరు తాగే వ్యక్తులపై ఏకంగా తాగుబోతులనే ముద్ర వేస్తూ ఉంటారు.అయితే బీరు తాగడం వల్ల మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.ఎక్కువ మోతాదులో బీరు తీసుకోవడం వల్ల శరీరానికి నష్టమే అయినప్పటికీ తగిన మోతాదులో బీరును తీసుకుంటే శరీరానికి చాలా మంచిదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

వాతావరణం హాట్ హాట్‌గా ఉన్నప్పుడు ఒక చల్లని బీర్ కొడితే ఎలా ఉంటుంది? ఆ మజాయే వేరు కదా! అవును, మరి. మజాగానే ఉంటుంది. అయితే దాని టేస్ట్ తెలిసిన వారికే ఆ మజా అందుతుంది. లేదంటే అందదు. అంటే డ్రింకింగ్ అలవాటు ఉన్నవారైతేనే బీర్ టేస్ట్‌ను ఎంజాయ్ చేయగలుగుతారని అర్థం. కానీ మోతాదుకు మించి తాగితే బీర్‌తోనూ అనర్థాలు తప్పవు, బీర్ తాగడం అనేది ఇప్పుడు చాలా మాములు విషయం అయిపోయింది, ఒకప్పుడు మందు తాగాలంటే అది చాలా పెద్ద తప్పుగా భావించేవారు, కాని ఇప్పుడు ఫ్రెండ్స్ కలిసిన, క్రికెట్ మ్యాచ్ ఉన్న, పండగలకి చుట్టాలు వచ్చిన, వీకెండ్ అయిన ఖచ్చితంగా బీరు పొంగాల్సిందే అన్నట్టుగా మారిపోయింది కాలం. ఫ్రెండుకు జాబొచ్చినా.. గర్ల్ ఫ్రెండ్ హ్యాండిచ్చినా.. ఇంటికి సుట్టమొచ్చినా.. రాకరాక వానొచ్చినా.. మస్తు..ఖుషీగా ఓపెన్ చేసేది బీర్ బాటిలే. అవును.. బాధైనా, సంతోషమైనా, వేడుకైనా, వేదనైనా బీర్తో షేర్ చేసుకోవడం మనోళ్లకు బాగా అలవాటైపోయింది. అయితే.. బీర్ తాగితే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నాయి కొన్ని స్టడీలు. బావొచ్చినా, బంధువొచ్చినా ఆఖరికి బాధొచ్చినా బీర్ తో వెల్ కమ్ చెప్తారు. చాలామంది. ఇంటికొచ్చిన చుట్టానికి బీర్ తో మర్యాద చేయకపోతే అదొక నామోషీ అని ఫీలవుతుంటారు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం .. థియేటర్లో సినిమా స్టార్టవడానికి ముందు ఈ యాడ్, ముఖేష్ యాడ్ ఉండాల్సిందే. కానీ.. మనోళ్లు అవన్నీ పట్టించుకుంటరా? ఇంటర్వెల్ కాంగనే... బయటికి పోయి ఓ దమ్ము గుంజి వస్తారు.. సినిమా అయిపోయి ఇంటికి వెళ్లేటప్పుడు మధ్యలో వైన్? షాపునకు వెళ్లి చల్లటి బీరు తాగి .. ఇంటికి వెళ్లిన తరువాత తల్లో.. పెళ్లామో అరుస్తారని అంతో.. ఇంతో తిని గుర్రుపెడుతారు.

బీర్? తాగితే పొట్ట రాదు..

బీర్ ప్రేమికులందరికీ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ ఓ వార్త మోసుకొచ్చింది. బీరు తాగితే ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నాయని పరిశోధకులు తెలిపారు. ఈ విషయం ఆ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలిందట. బీర్ తాగితే.. పొట్ట పెరుగుతుందని చాలామంది అనుకుంటారు. అందుకే.. చాలాసార్లు బీర్ తాగాలని ఉన్నా.. పొట్ట వస్తుందేమో అని భయపడి ఇంకో మార్గం చూసుకుంటారు. అయితే.. బీర్ తాగితే పొట్ట రాదని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైందని సైంటిస్టులు తెలిపారు. బీరులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలతో పోరాడుతాయట. శరీరంలో క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఎంజైములతో బీర్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫైట్ చేసి వాటిని నాశనం చేస్తాయట. ఒరెగాన్ యూనివర్సిటీకి చెందిన సైంటిస్టులు చేసిన స్టడీలో ఈ విషయం తేలింది.



మెరుగైన కంటి చూపు కోసం బీర్ ?తాగితే....

గట్టిగా రెండు బీర్లు తాగితే... కళ్లు తిరుగుతాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అని స్కూల్లో చదువుకున్న సోషల్ లెసన్ కళ్లముందు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ ముచ్చట పక్కకు పెడితే.. బీరు తాగడం వల్ల వయసు మీద పడిన తర్వాత వచ్చే దృష్టిలోపం సమస్య రాదట. కెనడాలో చేసిన స్టడీలో ఈ విషయం బయటపడింది. ప్రతిరోజూ ఓ గ్లాస్ బీర్ తాగితే.. కంటిచూపు మెరుగవుతుందట. శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు యాక్టివ్ గా పనిచేస్తాయట. అంతేకాదు బీర్ తాగినప్పుడు ఒత్తిడంతా పోతుందట. ఆ సమయంలో బ్లడ్ ప్రెషర్ కూడా అదుపులోకి వస్తుందట. ఇది ఎవరో చెప్పిన ముచ్చట కాదు.. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హైబీపీతో బాధపడుతున్న కొంతమందికి బీర్? తాగించి వారు చేసిన అధ్యయనంలో తేలింది.

బీర్ తాగితే గుండెపోటు రాదంట....

మనిషి పదికాలాల పాటు చల్లగా,ఆరోగ్యంగా ఉండాలంటే గుండె బాగుండాలి. దాని పనితీరులో ఏమాత్రం తేడా వచ్చినా... అంతే సంగతులు. బ్రిటీష్ మెడికల్ జర్నల్ పబ్లిష్ చేసిన ఓ ఆర్టికల్‌లో బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 24.7 శాతం తగ్గుతుందని తేల్చారు. ఇందుకు కారణం ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు మేలు చేయడమేనట. లండన్ యూనివర్సిటీ వాళ్లు చేసిన అధ్యయనంలో ... బీర్ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వస్తుందనేది అబద్ధం అని తేలింది. కొవ్వు పెరగడం, పొట్ట రావడం సంగతి అటుంచితే... ఇందులోని ఫ్లేవనాయిడ్లు బరువు తగ్గించడానికి తోడ్పడుతాయట.

బీర్ తాగితే కిడ్నీలో రాళ్లు మాయం

శరీరానికి ఎంత ఫైబర్ అందితే.. బాడీఅంత దృఢంగా అవుతుంది. జీవక్రియలు అంత సక్రమంగా జరుగుతాయి. ఈవిషయం ఏ డాక్టరును అడిగినా చెప్తారు. అందుకే.. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్నఆహారం తీసుకొమ్మని సలహా ఇస్తుంటారు.అయితే.. బీర్లో ఫైబర్ పుష్కలంగా దొరుకుతుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. ఇక కిడ్నీల్లో రాళ్లతో బాధపడేవారికి డాక్టర్లు వీలైనంత ఎక్కువ నీళ్లు తాగమని చెప్తారు. దొరికితే కలుషితం కాని స్వచ్ఛమైన కల్లు తాగమని చెప్తారు. కల్లు దొరికితే ఓకే. కానీ... పట్నంలో నాణ్యమైన కల్లు దొరకదు కాబట్టి కిడ్నీల్లో రాళ్లతో బాధపడే వారికి అప్పుడప్పుడు

బీరు తాగమని సలహా ఇస్తారు.ఎందుకంటే బీర్లో రాళ్లు కరిగించే గుణాలున్నాయి. పొటాషియం, మెగ్నీషియం బీరులో పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి.

బీర్ లో బీ విటమిన్?..

ఆరోగ్యంగా ఉండండి..రన్ అవుట్ కాకండి' అంటూ సిగరెట్ యాడ్లో రాహుల్ ద్రావిడ్ చెప్పేమాటలు గుర్తున్నాయా.... బీ-విటమిన్ తక్కువై ఆరోగ్యం విషయంలో కూడా రన్ అవుట్ కావొద్దంటే రోజుకో గ్లాసుబీర్ తాగమని చెప్తున్నారు పరిశోధకులు. బీర్? లో బి-విటమిన్? కంటెంట్? పుష్కలంగాఉంటుంది. కణాల ఆరోగ్యాన్ని బి-విటమిన్లు పెంచుతాయి. ఆరోగ్యానికి మాత్రమే కాదు..అందానికి కూడా బీర్ చాలా ఉపయోగపడుతుంది. వెంట్రుకల ఆరోగ్యం కోసం, పటుత్వం కోసం రకరకాల షాంపూలు, నూనెలు, ప్యాక్లు వాడి అలసిపోయారా? అయితే.. ఈ సారి బీర్ తో మీ జుట్టు కడిగిచూడండి. తేడామీరే గమనిస్తారు. అల్రెడీ మార్కెట్లో బీర్ షాంపూలు దొరుకుతున్నాయి కదా...

దయాబెటిస్...

బీర్లలో ఉండే ఆల్కహాల్ ఇన్సులిన్ సెన్సిటీవిటీని అధికం చేస్తుందట. దీని వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయట. 2011లో హార్వర్డ్? యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఓ రీసెర్చ్ ప్రకారం తరచూ తగిన మోతాదులో బీర్లను తాగుతున్న వారిలో టైప్ 2 దయాబెటిస్ వచ్చే అవకాశాలు 25 శాతం వరకు తగ్గుముఖం పట్టాయట. బీర్లలో ఉండే సాల్యుబుల్ ఫైబర్ దయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందట.ఏదైనా సరే మోతాదుగా తీసుకుంటే ఎటువంటి అనర్దాలు ఉండవు, మోతాదు మించితేనే అనారోగ్యం పాలు కావాల్సివస్తుంది, కాని బీరుని మితంగా తీసుకుంటే చాలా ఉపయోగాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఆరోగ్యంగా ఉన్న మగ లేదా ఆడ మనిషి రోజుకు 12 ఔన్సుల (దాదాపు 350 ఎంఎల్) మోతాదులో బీర్ తాగితే దాంతో ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయట. ఎన్ని బెనిఫిట్స్ ఉన్న తక్కువ మోతాదులో తాగితేనే అవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి, అదే పనిగా ఎక్కువ మోతాదులో బీర్లు తాగితే హార్ట్ సమస్యలతో పాటు, కిడ్నీ సమస్యలు వచ్చే ఆవకాశం ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు, సూపర్ స్టార్ రజినికాంత్ చెప్పినట్టుగా భోజనం అయిన.. బీరు అయిన మితంగా తీసుకుంటేనే ఔషదం.... అమితంగా తీసుకుంటే విషం అని గుర్తుపెట్టుకోండి.

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!




ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్ముడు అటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గ చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

## కేన్స్ 2026 వేదికపై తారల దుమారం..

# ఈసారి ముచ్చటగా ముగ్గురు!



ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 79వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు 2026 మే నెలలో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది భారత్ తరపున రెడ్ కార్పెట్‌పై ఎవరు మెరవబోతున్నారనే ఉత్కంఠకు తెరదించుతూ.. యువ నటి తారా సుతారియా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తన కెరీర్‌లో మొదటిసారి కేన్స్ వేదికపై అడుగుపెడుతున్న తారా.. అక్కడ తన గ్లామర్‌తో దుమారం రేపడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం తారా వ్యక్తిగత అవకాశంగా కాకుండా.. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ ప్రతిభను చాటిచెప్పే మరో అద్భుతమైన ఛాన్స్ గా మారుతోంది.

తారా సుతారియా అరంగేట్రానికి ప్రధాన బలాన్ని చేకూర్చింది తను నటించిన -టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్- చిత్రం. దర్శకురాలు గీతు మోహన్ దాస్ తెరకెక్కించిన ఈ సినిమా చుట్టూ ఉన్న అంతర్జాతీయ క్రేజ్.. తారాను గ్లోబల్ ఆడియన్స్‌కు మరింత చేరువ చేసింది. ఇప్పటికే గీతు మోహన్ దాస్ వంటి ప్రతిభావంతులైన దర్శకుల నుండి ప్రశంసలు అందుకున్న తారా.. కేన్స్ వేదిక ద్వారా తన నటనా సామర్థ్యాన్ని.. ఫ్యాషన్ సెన్స్‌ను ప్రపంచానికి పరిచయం చేయబోతోంది. ప్రస్తుతం తారా చేతిలో ఉన్న అంతర్జాతీయ ప్రాజెక్టుల దృష్ట్యా.. ఈ ప్రదర్శన తారా కెరీర్‌ను మలుపు తిప్పే -స్ట్రాటజిక్ మైలురాయి-గా మారనుంది. ఈ ఏడాది కేన్స్ వేదికపై తారా సుతారియా ఒంటరిగా కాకుండా.. మరో ఇద్దరు దిగ్గజ సుందరీమణులతో కలిసి సందడి చేయబోతుండటం విశేషం. దశాబ్దాలుగా కేన్స్ రెడ్ కార్పెట్‌కు చిరునామాగా మారిన ఐశ్వర్య రాయ్ బచ్చన్ .. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా స్థిరపడిన అలియా భట్ కూడా ఈ వేడుకలో పాల్గొనే అవకాశం ఉంది. తారా వంటి వర్ధమాన నటి.. ఐశ్వర్య - అలియా వంటి సీనియర్ తారలతో కలిసి ఒకే వేదికను షేర్ చేసుకోవడం భారతీయ సినిమా పవర్‌ను అంతర్జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే అవుతుంది. ముచ్చటగా ముగ్గురు భారతీయ భామలు అక్కడ చేసే హంగామా కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత దశాబ్దాన్ని పరిశీలిస్తే.. కేన్స్ వేదికపై భారతీయ నటీమణుల ఆరంగేట్రం నిరంతరం కొనసాగుతూనే ఉంది. 2018లో కంగనా రనౌత్, 2019లో ప్రియాంక చోప్రా, 2023లో సారా అలీ ఖాన్, మృణాల్ ఠాకూర్ .. 2025లో అలియా భట్, జాన్వీ కపూర్ వంటి వారు తమదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో 2026లో తారా సుతారియా రాక.. బాలీవుడ్ నుండి గ్లోబల్ మార్కెట్‌లోకి కొత్త తరం తారల్లో ఉత్సాహం నింపుతోంది. ఒకప్పుడు కేవలం కొద్దిమందికి మాత్రమే పరిమితమైన ఈ వేదిక.. ఇప్పుడు ప్రతిభావంతులైన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతుండటం శుభపరిణామం. ూాశ్రీంశీ =ఝుం - ప్రచార చిత్రాల విషయంలో ఇచ్చిపడేసిన స్టార్ రైటర్! చివరగా.. కేన్స్ వంటి ఉత్సవాలు కేవలం సినిమా ప్రదర్శనలకు మాత్రమే పరిమితం కాకుండా.. ఒక భారీ ఫ్యాషన్ .. బిజినెస్ నెట్‌వర్కింగ్ వేదికలుగా రూపాంతరం చెందాయి. తారా సుతారియా లాంటి తారలు అంతర్జాతీయ వేదికలపై మెరిసినప్పుడు.. అది మన సినిమాల కమర్షియల్ వ్యాల్యూను పెంచడంతో పాటు అంతర్జాతీయ నిర్మాణ సంస్థలతో ఒప్పందాలకు దారితీస్తుంది. ఈ మే నెలలో కేన్స్ రెడ్ కార్పెట్‌పై తారా సుతారియా సృష్టించబోయే ఆ -గ్లామర్ మ్యాజిక్- భారతీయ చలనచిత్ర రంగానికి మరింత ప్రచారాన్ని తెస్తుందనడంలో సందేహం లేదు. ఎవరు ఈ మెరుపు తీగలు? అంటూ హాలీవుడ్ దర్శకనిర్మాతలు, హీరోలు వెతికే ఈ వేదికపై తారా కోసం కూడా ద్వారాలు తెరుచుకుంటాయేమో చూడాలి.. ఐశ్వర్యారాయ్ కి అప్పట్లో హాలీవుడ్ నుంచి ఎలాంటి అవకాశాలు వెల్లువెత్తాయో ఇప్పుడు తారా సుతారియాకూ కూడా అలానే అవకాశాలు వెల్లువెత్తే అవకాశం లేకపోలేదు.

# రాకా: బన్నీ ప్లానే వేరు..

# అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..






ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెస్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి




బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫోటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా '×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్..

# మిరాయ్2 పై భారీ ప్లాన్!




టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×చీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి.ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా
వ ం ం ో ి ా ి
నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.